VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704584

సంపుటి 25 సంచిక 32 | విజయవాడ 18—5—75 ఆదివారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7.50	రు. 8.10
3 నెలలకు	22.50	24.30
6 నెలలకు	44.00	47.60
సంవత్సరమునకు	88.00	95.20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు



జి.ఎ. పరశురామ్ & కో.,
హైదరాబాద్. 4 A.P.

ఇదీ లోకం

స్మగ్లర్లకూ, బ్లాక్ మార్కెటీర్లకూ, ఆహార పదార్థాలు కల్తీచేసేవాళ్ళకూ యీ ఉరిశిక్ష ఎందుకు వెయ్యరూ?

రాష్ట్రానికి 2 లక్షల టన్నుల ఎరువులు

వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

కొనుగోలు ప్రారంభించాలని రైతులకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17

వచ్చే ఖరీఫ్ పంట కాలానికి అవసరమైన ఎరువులలో సగం మొత్తాన్ని వెంటనే ఈ నెల చివరివరకూ తీసుకోవలసిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ చొక్కారావు నేడిక్కడ రైతాంగానికి విజ్ఞప్తి చేశారు

ఖరీఫ్ పంటకాలానికి అవసరమైన రెండు లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువులను కేంద్రం మంజూరు చేసిందని, అందులో 50 శాతం (లక్ష టన్నులు) ఇప్పటికిప్పుడే రాష్ట్రానికి చేరాయని కూడా తెలిపారు.

మిగతా మొత్తం జూన్ చివరవరకు అందుతుందని అవసరమైతే అధికంగాకూడా ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందని శ్రీ చొక్కారావు తెలిపారు.

తక్కావి రుణాలు

ఖరీఫ్ కాలానికి తక్కావి రుణాల క్రింద పది కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశాం. అందులో 5 కోట్లు ఒకటి రెండు రోజుల్లో పంపిణీకి విడుదల చేస్తున్నాం అని తెలిపారు. అవసరమైతే ఇంకా అధికంగా కూడా ఇవ్వడానికి కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదించినట్లు ఢిల్లీ చర్చల అనంతరం నేడిక్కడ సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

రబీ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ సాధించిన కృషిని కేంద్రం అభినందించిందన్నారు.

రైతాంగానికి ఎరువుల గత రబీ కాలంలో నిర్ణయించిన మాదిరిగానే కొత్త పద్ధతిపై ఈసారి కూడా పంపిణీ చేస్తారు. కలెక్టర్లపై ఎరువుల సరఫరాకు సంబంధించి పెద్ద ఆంక్షలేమీ పెట్టలేదన్నారు.

ఎరువులు అందుబాటులో వుండడానికి అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

కలెక్టర్ల సమావేశం

ఖరీఫ్ పంట కాలంలో నిర్ణయాల సత్వర అమలుకు డెల్టా జిల్లాలైన ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు కలెక్టర్ల సమావేశం ఈనెల 19 వ తేదీన విజయవాడలో ఏర్పాటు చేశారు.

వ్యవసాయ మంత్రి ఇతర ఉన్నతాధికార్లు సమావేశానికి హాజరవుతారు

అలాగే రాయలసీమ జిల్లాల కలెక్టర్ల సమావేశం ఈ నెల 26 వ తేదీన కర్నూలులోనూ, తెలంగాణా జిల్లాల కలెక్టర్ల సమావేశం జూన్ 1 వ తేదీన హైదరాబాద్‌లోనూ ఏర్పాటు చేశారు.

తెలంగాణా ప్రాంత జిల్లా కలెక్టర్ల సమావేశానికి ముఖ్యమంత్రి కూడా హాజరవుతారన్నారు

వ్యవసాయరంగం ప్రత్యేకంగా ఖరీఫ్ కాలంలో సాధించాల్సిన 72 అంశాలపై కలెక్టర్ల సమావేశంలో విస్తృతంగా చర్చించడం జరుగుతుందన్నారు

1975-76 సంవత్సరానికి రాష్ట్రంలో 89 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి చేయాలని నిర్ణయించడమైనదన్నారు

65 లక్షల ఎకరాలవరకు వరి ధాన్యం ఉత్పత్తికి సాగు జరుగుతుంది.

పత్తి ఉత్పత్తిదార్లకు గిట్టుబాటు ధర చెల్లించాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ చటోపాధ్యాయ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ హక్సర్‌లను కోరామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎం. సి. ఓ పత్తి క్వింటాల్‌కు రు. 500 చెల్లించాలని, కనీసం రు 425 అయినా చెల్లించాలని కోరినట్లు తెలిపారు.

ప్రస్తుతం క్వింటాల్ రు. 350 చొప్పున కొనుగోలు చేస్తున్నారు.



"జయప్రకాశ్ ఉద్యమంపట్ల రాష్ట్రప్రజలలో వెల్లివిరిసిన మహోత్సాహం — సర్వోదయ నాయకుని సంతృప్తి"
—ఆంధ్రప్రభ పతాక శీర్షిక మే 4

"గత ఆరు సంవత్సరాలలోను తెలంగాణా ఆంధ్ర ప్రాంత ప్రజలు భారీయెత్తున తీవ్రమైన ఆందోళన సాగించి ఉన్నందున.... మరొక ఆందోళన ప్రారంభించడానికి జయప్రకాశ్ నారాయణ సాహసింపలేకపోయినారని స్పష్టమవుతూంది...."
— ఆంధ్రప్రభ, సంపాదకీయం మే 15

కంచికచర్లలో హరిజనుల పెళ్ళి పందిరిపై భూస్వాముల దాడి

పీటలమీది పెళ్ళిళ్ళు భగ్నం: ఆరుగురికి గాయాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మే 17

కంచికచర్లలో హరిజనుల పెళ్ళి పందిరిపై భూస్వాములు దాడి జరిపి మూడు పెళ్ళిళ్ళను భగ్నంచేసి ఆరుగుర్ని గాయపరచిన ఘటన నేడిక్కడ వెల్లడియైంది

13 వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ ఘటన జరిగింది. సుమారు 30-40 మంది భూస్వాములు, వారి హంగుదారు హరిజనవాడలోని పెళ్ళిపందిరిపై కర్రలతో దాడిచేసి ఆరుగుర్ని తీవ్రంగాకొట్టి గాయపరిచారు. ముగ్గురికి తలపై బలమైన గాయాలుతగిలి రక్తం ప్రవహించింది. రాజు అనే వ్యక్తి తీవ్ర పరిస్థితిలో విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడ్డాడు.

ఆ పందిటిలో మూడు పెళ్ళిళ్ళు ఒకేసారి చేసేందుకు సన్నాహాలు సాగుతున్నాయి. మూడు జంటలతోటూ పేరంటాళ్ళు, పిల్లలతో పందిరి అంతా కళకళలాడుతూ హడావుడిగా [illegible] హఠాత్తుగా ప్రత్యక్షమయ్యారు. దాదాపు 300 మంది [illegible] భయభ్రాంతులై కేకలు పెడుతూ చెల్లాచెదరయ్యారు. అక్కడి సామాగ్రి అంతా చిందరవందరగా పందిరి కూలిపోయింది. వధూవరులు మాత్రం ఎలాగో ప్రాణాలు అరచేత పట్టుకుని బయట పడ్డారు.

భూస్వాముల దాడికి పుర్రా వెంకటనరసయ్య, పుర్రా కోటయ్య, దమ్మాలపాటి అప్పారావు, కందుమూర్తి అప్పయ్య, దమ్మాలపాటి పెద అప్పయ్య, నాయకత్వం వహించారు.

పుగవారు తగాదా

ఇక్కడి పుగవారు అమ్మే హరిజనులకు భూస్వాములు వాయిగ్గెదు వేల రూపాయల రుణం తీర్చవలసివుంది. పాత లెక్కల ప్రకారం తక్కువ డబ్బు యిస్తామని భూస్వాములు వాదిస్తున్నారు. అదికూడా ఇవ్వడం జరగలేదు ఈ సందర్భంగా 11 వ తేదీన ఒక హరిజనుణ్ణి భూస్వాములు రేడియోరూమ్ వద్దకు తీసుకెళ్ళి తీవ్రంగా కొట్టిందికాక వారే కేసులు పెట్టారు. అనంతరం హరిజనులుకూడా కేసు పెట్టారు.

ఎస్. ఐ. అక్రమాలు

13 వ తేదీ ఉదయం సబ్ఇన్స్పెక్టర్ హరిజనులను పిలిపించి భూస్వాముల సమక్షంలోనే ఇద్దర్ని కొట్టాడు. ఇదేమి అన్యాయమని అడిగితే ఎస్సై సాకులు చెప్పాడు

సాయంత్రం భూస్వాముల దాడిజరిగింది. ఆ రాత్రికి రాత్రే హరిజనులు ఈ విషయాన్ని విజయవాడలోని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. జె. దొర, జిల్లా కలెక్టర్ శ్రీ బెనర్జీలకు నివేదించారు. డి. ఎస్. పి. [illegible] ఆ ప్రాంతాన్ని మర్నాడు సందర్శించారు.

22 మంది అరెస్టు, బెయిల్‌పై విడుదల

దాడిదార్లయిన 22 మందిని పోలీసులు అరెస్టుచేసి 15 వ తేదీన కోర్టు ముందు హాజరుపరచగా బెయిల్‌పై వారిని విడుదల చేయడం జరిగింది.

"జె. పి. నినాదం మోసపూరితమైనది"

తరిమెల నాగిరెడ్డి ప్రకటన

కొజికోడ్, మే 17

జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం అధికారవర్గంలోని ఒక సెక్షన్‌కు ప్రాతినిధ్యం వహిస్తుందని; ఆయన సంపూర్ణ విప్లవ నినాదం మోసపూరితమైందని రెవల్యూషనరీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి నేడిక్కడ అన్నారు.

జె పి. ఉద్యమం, ఆయన ప్రతిపాదిస్తున్న సంపూర్ణ విప్లవం దేశంలోని సామాజిక ఆర్థిక పరిస్థితులను మార్చలేదని విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. సంపూర్ణ విప్లవ నినాదం ద్వారా అస్థిరత్వం మినహా సాధించేదేమీ వుండబోదని చెప్పారు.

సరైన వర్గ కార్యక్రమం లేక జాతీయ కార్యక్రమం లేకుండా సంపూర్ణ విప్లవమెలా ప్రజా ఉద్యమమవుతుందని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు.

జయప్రకాశ్ ఉద్యమంపట్ల మార్క్సిస్టు పార్టీ వైఖరి [illegible] ఒకేవిధంగా లేదన్నారు. మార్క్సిస్టుపార్టీ కూడ అధికార వర్గంలో భాగమే. ముఖ్యంగా కేరళలో ఎలాగోలాగైనా తిరిగి అధికారంలోకి రావాలనేదే వారి కార్యక్రమం అని చెప్పారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 17

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 106.0 ఫారన్ హీట్ డిగ్రీలు.

జీలంనదికి వరదలు

శ్రీనగర్, మే 17

భారీ వర్షాల ఫలితంగా జీలంనది, ఇతర చిన్ననదులు పొంగి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

వరద ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధంగా వుంచారు.

సంగం వద్ద జీలంనది నీటి మట్టం 7.12 అడుగుల పెరిగింది.

జీలం నదికి కట్టలు ఎక్కడా తెగలేదని పరిస్థితి అదుపులోనే వున్నదని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ప్రకటించారు.

అయితే నది వరదలవల్ల జాతీయ రహదారి రెండున్నరమైళ్ళ పొడవున నీట మునిగివున్నదని చెప్పారు.

విద్యుత్‌ను అక్రమంగా వినియోగించిన

పరిశ్రమలకు శాశ్వతంగా విద్యుత్ సరఫరా బంద్

హైదరాబాద్, మే 17

విద్యుత్‌ను అక్రమంగా వినియోగించుకున్న నగరంలోని ఒక వనస్పతి నూనె మిల్లుకు రాష్ట్ర విద్యుత్ బోర్డు నేడు రు. 17,13,698 జరిమానా విధించి విద్యుత్ సరఫరాను నిలిపివేసింది.

విద్యుత్‌బోర్డు ఛైర్మన్ శ్రీ ఎన్. తాతారావు యీ విషయాన్ని పత్రికా సమావేశంలో వెల్లడిస్తూ విద్యుత్ అక్రమ వినియోగ నిరోధానికి ప్రజలు తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

విద్యుత్తును అక్రమంగా వినియోగించిన పరిశ్రమలకు శాశ్వతంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని హెచ్చరించారు.

నగరం వెలుపలి ప్రాంతంలో [illegible] సమీపంలోగల కెండియా వనస్పతి ఆయిల్ మిల్లులో ఈ సంఘటన జరిగింది.

విద్యుత్ శాఖ సిబ్బంది ఈ విషయాన్ని ఈనెల 15 వ తేదీ రాత్రి కనుక్కున్నారు.

విద్యుత్‌శక్తి అక్రమ వినియోగ నిరోధక బృందం ఈ మిల్లువద్దకు వెళ్ళి విద్యుత్ సరఫరా నిలుపు చేయడానికి ప్రయత్నం చేసుకుంటుండగా యజమాని అటకాయించి వారిపై దాడి కూడా చేసినట్లు శ్రీ తాతారావు తెలిపారు. అందుకుగాను యజమానిపై పోలీసులు కేసును నమోదు చేశారన్నారు

రాష్ట్రంలో విద్యుత్ అక్రమంగా వినియోగించబడడాన్ని నిరోధించడానికి ఏడు బృందాలను హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలలో నియమించినట్లు తెలిపారు.

1974-75 సంవత్సరంలో విద్యుత్ అక్రమ వినియోగదార్లపై దాదాపు ఒక కోటి రూపాయలదాకా జరిమానా విధించినట్లు తెలిపారు.

ఇలాంటి అక్రమ చర్యల నిరోధానికి ప్రత్యేక కోర్టులను నియమించాలని ఆయన సూచించారు అవసరమైతే కఠినశిక్షలను విధించడానికి కూడా చట్టాన్ని సవరించాలన్నారు.

25 శాతం నష్టం

రాష్ట్రంలో ఉత్పత్తి అయిన మొత్తం విద్యుత్తులో 25 శాతం నష్టం జరుగుతున్నదని లైన్‌లాస్‌లో 20 శాతాన్ని తగ్గించడానికి కనీసం రు. 80 కోట్లు అవసరమని అన్నారు.

వ్యవసాయ అవసరాలకు వినియోగించే విద్యుత్ వినియోగంలో తమిళనాడు, మహారాష్ట్ర తరువాత ఆంధ్రప్రదేశ్‌ది అగ్రస్థానమని రెండులక్షల 75 వేల పంపుసెట్లు రాష్ట్రంలో వున్నాయని తెలిపారు

విద్యుత్ అక్రమ వినియోగానికి ఆటోమాటిక్ డెమ్ స్విచెస్‌ను మీటర్స్‌తోపాటు ఏర్పాటు చేయాలని విద్యుత్ బోర్డు సమావేశం నిర్ణయించిందన్నారు.

గుజరాత్ ఎన్నికల్లో బహుముఖ పోటీలు

నామినేషన్ల ఉపసంహరణ పూర్తి

అహ్మదాబాద్, మే 17

జూన్‌లో జరుగనున్న గుజరాత్ ఎన్నికల్లో ఒకటి రెండు చోట్ల మినహా మిగతా అన్ని నియోజక వర్గాలలో బహుముఖ పోటీలు జరుగుతాయి

నామినేషన్ల ఉపసంహరణకు యీరోజు ఆఖరు రోజు. ఎక్కువచోట్ల కాంగ్రెసు, జనతాఫ్రంట్, కిసాన్ మజ్దూర్ లోక్‌పక్ష మధ్య పోటీ జరుగుతుంది.

ఇప్పటివరకు అందిన వార్తల ప్రకారం మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ కాన్తిప్రసాద్ పాండ్య సిండికేట్ అభ్యర్థి శ్రీ దురాభాయ్ దోలాభాయ్ దేశాయ్ ముఖాముఖి పోటీ నెదుర్కొంటున్నారు. రద్దయిన శాసనసభ సభ్యులైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లాల్ భాయ్ హండివాలా అత్యధిక ప్రత్యర్థులు పదిమందినిఎదుర్కొంటున్నారు ఈ రెండు నియోజకవర్గాలు అహ్మదాబాద్ నగరంలోనివే.

ఎన్నికల్లో పోటీచేస్తున్న ఒకే ఒక మాజీ ముఖ్యమంత్రి కిసాన్ మజ్దూర్ లోక్‌పక్ష అధ్యక్షులు అయిన శ్రీ చిమన్‌భాయ్ పటేల్ బరోడా జిల్లాలోని ఓట్సూర్ నియోజక వర్గంలో చతుర్ముఖ పోటీని ఎదుర్కొంటారు.

గుజరాత్ రాష్ట్ర సిండికేట్ అధ్యక్షులు శ్రీ బాబుభాయ్ జశ్భాయ్ పటేల్ సబర్మతి నియోజకవర్గంలో ఆరుగురు ప్రత్యర్థులను ఎదుర్కొంటారు.

కాంగ్రెసుపార్టీ తరపున పోటీ చేస్తున్న ఆరుగురు మహిళా అభ్యర్థులలో రద్దయిన శాసనసభ సభ్యురాలు శ్రీమతి కోకిలాబెన్ వ్యాస్ ఒకరు.

మొత్తం 182 స్థానాలకు కాంగ్రెసు పార్టీ ఒక్కటే పోటీ చేస్తున్నది. జనతా ఫ్రంట్ 180 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. వీరిలో ఎక్కువమంది సిండికేట్, జనసంఘ్ సభ్యులు.

శాసనసభ స్పీకర్ శ్రీ ఆర్. టి. లూకా త్రిముఖ పోటీని ఎదుర్కొంటున్నారు. పార్లమెంటు సభ్యులైన జి పి సి సి కోశాధికారి ఫతేసింగ్‌రావు గైక్వాడ్ బరోడా నియోజక వర్గంలో త్రిముఖ పోటీకి గురౌతున్నారు.

భావ్‌నగర్ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ మూడు సీట్లకు పోటీ చేస్తున్నది.

జూన్ 4 న 'మహారాష్ట్ర బంద్'

సంయుక్త కార్యాచరణ కమిటీ నిర్ణయం

బొంబాయి, మే 17

29 రోజులుగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జిల్లా పరిషత్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా జూన్ 4 న "మహారాష్ట్ర బంద్"కు అన్ని ట్రేడ్ యూనియన్ల సంయుక్త కార్యాచరణ కమిటీ నేడు పిలుపిచ్చింది

మరో ప్రక్క సమ్మెను బలపరుస్తూన్న నాగపూర్ డివిజన్‌కు చెందిన ఇద్దరు సివిల్ సర్జన్లను, ఒక అసిస్టెంట్ రిజిస్ట్రార్ (కో - ఆపరేటివ్ సొసైటీస్)ను బదిలీ చేస్తూ, మరో 9 మంది మొదటి తరగతి రెండవ తరగతి అధికారులను సస్పెండు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం యీ విధంగా మొత్తం గత మూడు రోజుల్లో

(మిగతా 2 వ పేజీలో)

కీలక దశలో భారత-పాక్ చర్చలు

న్యూఢిల్లీ, మే 17

భారత్-పాకిస్తాన్‌ల మధ్య చర్చలు నేడు మూడవరోజు అనంతరం కీలక దశకు చేరుకున్నాయి

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ముందువున్న 1971 కేసులోఉన్న అంశాలపై ఇస్లామాబాద్ నుండి సమాధానం కొరకు పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఎదురుచూస్తోంది.

రెండు రోజుల సుదీర్ఘ చర్చల అనంతరం రూపొందించిన పథకాలపై ఇస్లామాబాద్ నుండి వచ్చే సమాధానంమీద పౌరవిమానయాన సమస్యలపై చర్చలు ఆధారపడి వున్నాయి.

రెండు దేశాల విదేశాంగశాఖ కార్యదర్శులు, తమ సహాయకుల సహాయంతో రూపొందించిన పథకాలను రహస్యంగా వుంచారు పాకిస్తాన్ అభిప్రాయాలను గౌరవించేందుకు భారతదేశం ఇచ్చిన రాయితీలు ఈ పథకాలలో పొందుపరచడం జరిగిందని భావిస్తున్నారు. రెండు దేశాల మధ్య పౌర సంబంధాల ఏర్పాటుకు ముందుగా అంతర్జాతీయ సంస్థముందు కేసుల ఉపసంహరణకు పాకిస్తాన్ నిరాకరిస్తూ వస్తున్నది.

పౌర విమానయాన అంశాలతోపాటు రెండు ప్రతినిధివర్గాల చర్చలలోకి వచ్చిన మరో నిర్దిష్టమైన అంశం చీనాబ్ నదిపై హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణమని తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలు ఎండిపోతాయనే భయాన్ని పాకిస్తాన్ వ్యక్తం చేసింది. ఈ అంశంపై నిన్న సాయంత్రం, యీరోజు ఉదయం జరిగిన చర్చల సందర్భంగా ప్రాజెక్టు సంబంధించి కొన్ని వివరాలను పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి భారత్ అందచేసింది, దానిపై మరింత సాంకేతిక సమాచారం

(మిగతా 2వ పేజీలో)

అలెప్పీబోట్ క్రూ అసోసియేషన్ ఎన్నికల్లో మార్క్సిస్టు పార్టీకి శృంగభంగం

తిరువనంతపురం, మే 17

కేరళలో మార్క్సిస్టులకు అన్ని రంగాల్లో చుక్కెదురుగావుంది. అలెప్పీ బోట్ క్రూ అసోసియేషన్ విషయంలో కూడా ఈ పార్టీకి పరాభవం కలిగింది. బోట్ క్రూ అసోసియేషన్ (పడవలు నడిపేవారిసంఘం)చాలాదీర్ఘ కాలచరిత్ర గల సంస్థ. విప్లవ పోరాట చరిత్ర వుంది. పున్నప్రవాయలార్ ఉద్యమంలో పాల్గొన్నది. ఇపుడున్న మార్క్సిస్టుపార్టీ తమంద హస్తాలలో చిక్కకుండా కాపాడబడింది. అలెప్పీ బోట్ క్రూ అసోసియేషన్‌కు మార్క్సిస్టులకు మధ్య వివాదం చిన్నదికాదు. కోర్టులదాకా వెళ్ళింది. తీవ్రపోరాటాలు జరిగాయి. ఈ యూనియన్ను తనచెప్పుచేతలలో వుంచుకోవాలని మార్క్సిస్టులు నానాయాతనలు పడ్డారు.

అలెప్పీపట్టణం మధ్యలో యీ యూనియన్‌కు విలువైన స్వంత ఎస్టేటు ఆస్తి వుంది. దీనినికాజేయడానికిమార్క్సిస్టులు నానాయాతనలు పడ్డారు.

థామస్ ప్రభృతులఎన్నిక

రాష్ట్ర పరిశ్రమల మంత్రి కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి.వి థామస్, యం. టి. చంద్రసేనన్‌లు యీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా ఎన్నికైనారు. ఇది దీర్ఘకాల పోరాట ఫలితం. ఇటీవలనే ఎన్నికలు జరిగాయి. అప్పటినుండి మార్క్సిస్టులకు కడుపు మంటగా వుంటున్నది. గత వారం చంద్రసేనన్ను చంపించడానికి మార్క్సిస్టులు తమ గూండాలను పంపించారు. అదృష్టవశాత్తూ ఆయన వారి బారినపడలేదు. పోలీసులు సకాలంలో చర్యలు తీసుకున్నారు

1969 ఏప్రిల్ 13 న అసోసియేషన్ వార్షిక సమావేశం సందర్భంగా మార్క్సిస్టులు యూనియన్ను స్వాధీనం చేసుకోవాలన్న దురుద్దేశంతో చట్ట వ్యతిరేకంగా యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటుచేసి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిని యెన్నుకోవాలని ప్రయత్నం చేశారు. అప్పుడు పోలీసు కాపలా కూడా చూస్తున్న ఇ ఎం ఎస్. నంబూద్రిపాద్ అభయహస్తమిచ్చారు. పోలీసులకు ఆదేశం పంపించి జోక్యం చేసుకోవద్దని చెప్పారు. ఫలితంగా మార్క్సిస్టులు యూనియన్ ఆఫీసును పట్టుకున్నారు.

తరువాత చట్ట ప్రకారం ఏప్రిల్ 20 న జనరల్‌బాడీ సమావేశం జరిగింది. టి వి థామస్, చంద్రసేనన్‌లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారు

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హైకోర్టుకు వెళ్ళి కార్యాలయ భవనంలో ప్రవేశించే అధికారం తెచ్చుకున్నారు. అయితే పోలీసులు "మార్క్సిస్టు ఆక్రమణదారులకు" తోడ్పాటు యిచ్చారు.

అది సివిల్ కేసు అయినందువల్ల స్థానిక మున్సిఫ్ కోర్టులో కేసు వేయబడింది. యూనియన్ కార్యాలయాన్ని అప్పగించాలన్న విజ్ఞప్తి చేయబడింది కోర్టు తీర్పు చెబుతూ మార్క్సిస్టులు పైదొంగాలని ఆదేశం ఇచ్చింది. మార్క్సిస్టులు అసోసియేషన్ కార్యనిర్వాహకులుగా పనిచేయడానికి వీలులేదని తెలిపింది మార్క్సిస్టులు అప్పుడు మళ్ళీ కోర్టులో అప్పీలు చేశారు.

తరువాత ఒక కమిషన్ పర్యవేక్షణ క్రింద కొత్తగా ఎన్నికలు జరపాలని కోర్టు ఆదేశించింది. ఓటర్ల జాబితా వివాదం ఫలితంగా ఎన్నికలు జరగలేదు

మార్క్సిస్టులు ఓటర్ల జాబితాకు సంబంధించి అనేక [illegible] చర్యలకు పాల్పడ్డారు. ఎన్నో కుంభకోణాలు జరిపారు. ఫలితంగా హైకోర్టు, సుప్రీమ్ కోర్టుల వరకూ వెళ్ళవలసివచ్చింది.

అంగీకృత జాబితా ప్రకారం జనవరి 20న ఎన్నికలు జరపవలసివుండగా మార్క్సిస్టులు అన్ని కోర్టులు తిరిగారు. అయినా వాళ్ళ ప్రయత్నాలు ఫలించలేదు.

అయితే జనవరి 25 న క్విలన్ మున్సిఫ్ కోర్టు నుండి ఇంజంక్షన్ తెచ్చారు. తిరిగి ఫిబ్రవరి 22 న ఎన్నికలు జరిపించాలని నిర్ణయమైంది. తిరిగి వాటిని వాయిదా వేశారు.

చివరికి ఎన్నికలు జరిగాయి. థామస్, చంద్రసేనన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా ఎన్నికైనారు. ఎన్నికలపై కమిషన్ నివేదిక ఆమోదించకుండా చేయాలని చంద్రసేనన్ను ప్రధాన కార్యదర్శి బాధ్యత తీసుకోకుండా చేయాలని ప్రయత్నించి కోర్టులకు వెళ్ళి శృంగభంగం పొందారు.

కార్యాలయం స్వాధీనం చేయకుండా ఇబ్బందులు కల్పించారు కార్యాలయ భవనంలో కొన్ని తమ జెండా [illegible] వున్నాయని హైకోర్టుకు వెళ్ళారు అయినా [illegible] లేదు. (పి యస్. యస్.)

ఎవరెస్టు విజేతగా జపాన్ మహిళ

ఖాట్మండు, మే 17

ప్రపంచ చరిత్రలో మహిళలలో ప్రథమంగా ఎవరెస్టు శిఖరాన్ని జపాన్‌కు చెందిన మహిళ అధిరోహించిందని నేపాల్ విదేశాంగమంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

ప్రపంచంలోకెల్లా అతిపెద్ద పర్వత శిఖరమైన దీనిపై 8 నిన్న స్థానిక కాలమానం ప్రకారం 12.30 లకు శ్రీమతి జుంకోటాబి (35) చేరుకున్నారని ఆ ప్రకటనలో వుంది.

ఆమె వెంట ఒక షెర్పా గైడ్ ఆంగ్ షెరింగ్ వున్నారు.

29,028 అడుగుల ఎత్తుగల ఈ శిఖరాన్ని అధిరోహించిన ప్రథమ మహిళ శ్రీమతి జుంకోకు మూడు సంవత్సరాల బిడ్డ వుంది.

15 మంది గల జపాన్ మహిళా బృందం శ్రీమతి ఐకో హిసానో నాయకత్వాన శిఖరంపైకి ఆగ్నేయ అంచుబాట వెంట బయలు దేరింది.

[illegible] 1953 లో ఎడ్మండ్ హిల్లరీ, షెర్పా టెన్సింగ్ నార్కేలు వెళ్ళి మొదటిసారిగా ఎవరెస్టుపై విజయాన్ని సాధించారు, ఆ తరువాత గత 21 సంవత్సరాల్లో 35 మంది పురుషులు ఈ శిఖరాన్ని అధిరోహించారు.

జపాన్ మహిళాబృందానికి ముందు యిప్పటికి యీ శిఖరాన్ని ఏడు బృందాలు అధిరోహించాయి

హిల్లరి తర్వాత 1970 లో స్విస్ బృందం, 1973 లో ఇటలీ బృందం అధిరోహించాయి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన 35 మందిలో మొట్టమొదట అధిరోహించిన షెర్పా నార్కేబంధువైన నవాంగ్ గొంబూ ఒక్కరే శిఖరాన్ని రెండు సార్లు ఎక్కారు

శ్రీమతి గాంధీ హర్షం

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఎవరెస్టు శిఖరాన్ని మహిళ అధిరోహించటం ఎంత గొప్ప వార్త అని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి వ్యాఖ్యానించారు.

జపాన్ బృందానికి అభినందన సందేశం పంపిస్తూ మహిళల ధైర్యం కృషి, దీక్షకు జేజేలర్పించారు

"జీవనజ్యోతి"
నీరాజనం
ప్రత్యేక రేడియో కార్యక్రమం
తప్పక వినండి!

జనం నీరాజనం పడుతున్న చిత్రానికి జగమెరిగిన 'ఇద్దరి' నీరాజనం వెల్లువ గోదారిలా, చల్లని కోనసీమలా మండు వేసవిలో మల్లెలు చల్లుతున్న

డి.వి.యస్. ప్రొడక్షన్స్ "జీవనజ్యోతి"పై ఆంధ్రుల అగ్ర దర్శకుడు శ్రీ కె. విశ్వనాథ్, అభిమాన నటమణి వాణిశ్రీ వ్యాఖ్యానం మే 19 వ తేదీ సోమవారం రాత్రి 9 గం॥30 ని॥లకు 'వివిధభారతి'లో వినండి

మన రాజకీయాలు

కొత్తవారు రాకపోగా తనతో ఉన్నవారిని ఇరుకున పెట్టిన జె. పి. దక్షిణాపథయాత్ర

ఈ వారం కర్ణాటక రాష్ట్రంలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ పర్యటన ముగియడంతో ఆయన దక్షిణాది రాష్ట్రాల పర్యటన పూర్తి అయింది. ఇంతవరకు ఉత్తరాదిలో మహోధృతంగా జరుగుతున్నట్లు నమ్మించడానికి ఒకటే రొద పెడుతున్న జె.పి. వందిమాగధ పరివారం, ప్రచార సాధనాలు 'ఇక చూసుకోండి జె.పి. దక్షిణాదిని జాగరితం చేయడానికి ప్రవేశిస్తున్నాడని' లోక్‌నాయకునికి కైవారాలు, స్వాగత సత్కారాలు మొదలుపెట్టేసి జరిపాయి. జె.పి. దక్షిణాదికి రావడానికి పూర్వం అగస్త్యుడు వింధ్య పర్వతాలను దాటి ఈ ప్రాంతం వచ్చినట్లుగా అలుపు సోయిన గానట్టీపట గాథలను మించిన స్థాయిలోనే ప్రచారం సాగింది. తీరా ఇప్పుడు లోక్‌నాయకుని దక్షిణభారత పర్యటన ముగిసిన తర్వాత జె.పి. ఉద్యమానికి సిద్ధాంత పరంగానూ రాజకీయంగానూ మాత్రం ప్రాతినిధ్యం వున్నట్లు కోశానా అనుమానించడానికి ఆస్కారంలేని పథకాలు, పత్రికలు వ్రాస్తున్నా దాన్నిబట్టి లోక్‌నాయకుని దక్షిణాపథ యాత్ర మహా వైఫల్యం అని తెలుస్తుంది. ఇది ఏవో ద్వేషి ప్రత్యర్థిగానో కాక వాస్తవంగా, ఆశ్చర్యకరమే అయినప్పటికీ స్పష్టంగానే చెప్పబడింది.

ఏడాదిపాటు బీహార్‌లో జె.పి. నేతృత్వాన సాగిన 'మహోద్యమం', 'సంపూర్ణ విప్లవం', అవినీతి నిర్మూలన లాంటి అస్పష్ట దీర్ఘకాలిక కార్యాల మాట అటుంచి కనీసం లక్షణ నిర్దిష్ట లక్ష్యంగా నిర్వచించుకొన్న గఫూర్ మంత్రివర్గం బర్తరఫ్, రాష్ట్ర శాసనసభ రద్దు అన్న అతి చిన్నవాటినైనా సంపూర్ణంగా అటుంచి పాక్షికంగానైనా సాధించిందా? జె.పి. ప్రచారకులు ఎంత ఉత్ప్రేక్షించి చెప్పినా, వ్రాసినా అది జరగలేదనేది కఠోర వాస్తవం. శాసనసభ రద్దుకాలేదు; మంత్రివర్గం మారినా అది జె.పి. ఉద్యమం పీడకారి తప్పుకొనిన తర్వాతనే. అప్పుడు కూడా ఆయన ఉద్యమం అంటూ ఒకటి జరిగిందన్న దానితో నిమిత్తం లేకుండానే మామూలుగా ముఠా కక్షలు, రాయబారాలు అన్నీ అవలక్షణాలతో జరిగే కాంగ్రెస్‌పార్టీ సాంప్రదాయానికి భిన్నం కాని పద్ధతిలోనే అతి సాధారణంగానే జరిగిపోయింది. 19, 20 చోట్ల "జనతా సర్కార్" ఏర్పాటు ప్రకటన నిజమని జె.పి. చెప్పుకోడం వరకే పరిమితమైంది ఆయన బీహార్ ఉద్యమం.

అతిరథ మహారథుల ధర్మ సందేహాలు

అసలు బీహార్‌లో జరిగింది జె.పి. ఉద్యమం అవునా కాదా, అది వుందా వూడిందా అన్న సందేహం జె.పి. 'సంపూర్ణ విప్లవ' సమరానికి నియమింపబడిన అతిరథ మహారథులైన మొరార్జీదేశాయ్ మధులిమాయేలకే కలుగుతున్నట్టుంది. బీహార్‌లో జె.పి. ఉద్యమం అంటూ ఏదీలేదని, మరే రాష్ట్రంలోనూ అలాంటిది ప్రారంభం కాలేదని సహజ సిద్ధమైన తన పెంకెతనంతో ఒక రోజు మొరార్జీదేశాయ్ తేల్చేస్తే, చావలేదు, దానలేదు అది తాత్కాలికంగా జనుకుతున్నదని మధులిమాయే గుండెలు బాదుకుంటున్నారు. ఉన్నా, ఊడినా అది బీహార్‌లో సాధించిందేమిట, ఇతర రాష్ట్రాలలో సాధించబోయేదేమిటన్న ఇబ్బందికరమైన ధర్మ సందేహాలకు మాత్రం సమాధానం దొరకడం దుర్లభం. ఇంత గొంతుచి జె.పి. పేద్రు రావనతో రత్న శెక్కుతున్నాడని, అప్పై రాజ్య, నిష్పృహలకు ప్రతిరూపమే బీహార్ ఉద్యమాన్ని అఖిలభారత ఉద్యమంగా విస్తృతీకరిస్తున్న ఈ విషాద విచిత్ర కథ అని జె.పి. ఉద్యమ మూల సిద్ధాంతాలను వ్యూహాన్ని ఎత్తుగడలను వివాదాలను పరిశీలిస్తున్న వారు మొదటి నుండి చెబుతుంటే అది నమ్మటం ఎలా అన్న సహృదయులు ఈ క్రింది మాత్రం గమనించాలి.

"బీహార్‌లో మంత్రివర్గం బర్తరఫ్, రాష్ట్ర శాసనసభ రద్దు కొరకు ఎందరో రక్తం ధారపోసినా, మరెందరో ఎన్నో త్యాగాలు చేసినా (85 మంది జె.పి.ని నమ్ముకొని తమ శాసనసభా సభ్యత్వాలను వోల్పోయారు - ఇది మావేష్ప) పరిస్థితిలో ఏ విధమైన మార్పు రాలేదు. గుజరాత్‌లో ఉద్యమం విజయవంతంకావడానికి బీహార్ ఉద్యమంలో స్తబ్దతఏర్పడిపోవడానికి కారణాలఏవో శ్రీజయప్రకాశ్ నారాయణ్ వివరణ చేయవలసి వుంటాను......బీహార్ ఉద్యమం విజయవంతం కానందున ఆ ఉద్యమ స్వరూపం, స్వభావాన్ని మార్చి అఖిలభారత ఉద్యమంగా నిర్వహించవలసిన అవసరం ఏర్పడింది".–ఆంధ్రప్రభ సంపాదకీయ వ్యాఖ్య మే 15.

ఆంధ్రప్రదేశ్‌లో అంతంత మాత్రమే

ఈ అఖిలభారత ఉద్యమ నిర్వహణకు సన్నాహక చర్యల్లో భాగంగానే జె.పి. దక్షిణాది పర్యటన ఉద్దేశింపబడింది. మొదటగా పర్యటించిన ఆంధ్రప్రదేశ్‌లో జె.పి. స్వాగతాల్లో చేరినారు జనసంఘీయులు వారితోపాటు వేర్పాటు ఉద్యమాల్లో తిరిగిన మహావరులు, 1969-71 లో తుడిచిపెట్టుకొని పోయి, యిప్పుడిప్పుడే ఉత్తేజం పొంది ఊపిరి పోసుకొని దాన్నిపుష్టంనుండి తెర వెడలుతున్న శ్రీ నీలం సంజీవరెడ్డి లాంటి నవయువక 'వృద్ధులు' అప్పటికే 'అవినీతి వ్యతిరేక' పేరుతో చరిత్రకెక్కిన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రభృతులు. సరిగా ఈ వర్గాల ప్రయోజనాలనుద్దేశించి ఎక్కుపెట్టేటట్లుగానే సభల్లో జె.పి. 'విచారధార' సాగింది. పర్యటన ముగిసిన తర్వాత జె.పి. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమ నిర్వహణకు ఒక కమిటీని, కన్వీనర్‌ను నియమించి మరీవెళ్ళారు. బహిరంగసభలకు హాజరైన సంఖ్యను బట్టో, ఆయనకు స్వాగతం పలికినవారి సంఖ్యను బట్టో, వేదికలపై కనబడ్డ ముఖాలను బట్టో జె.పి. ఉద్యమం పేరుతో మనరాష్ట్రంలో ఏదో ఒక ముసుగులో పచ్చిన్నకరి ఆందోళన లేవదీయగల వర్గాలను, వారి శక్తిని, ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయడం సరికాదు. అయినా ఆయన పర్యటనవల్ల కలిగిన ఇన్‌స్టంట్ (సద్యః) ఫలితాలు మటుకు అంత ఆశావహంగా లేవు. మన రాష్ట్రంలో జె.పి. పర్యటనపై మచ్చుకు కొన్ని పత్రికా వ్యాఖ్యలు చూస్తే ఈ విషయం తెలుస్తుంది.

"ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ జయప్రకాశ్‌తో కలిసి కనిపించిన వారిలో పెద్ద ప్రజా ఉద్యమాన్ని నడిపించగల రాజకీయవాదులు లేరంటే అతిశయోక్తి కాకపోవచ్చు...... శ్రీ జయప్రకాశ్ నారాయణ్ భారతదేశమంతటా పేరు పొందినవారే అయినప్పటికీ ఆయన విజ్ఞతను శంకించేవారు ఎవరూ వుండరని ఇంచుమించు అందరూ అంగీకరిస్తున్నప్పటికి అనేకకారణాలవలన ప్రస్తుతపు ఉద్యమం కొన్నిరకాలమేధావులవర్గాల్లో, కొందరు యువకులలో కలిగించిన సంచలనం ఇతరులలో కలిగించలేదనిపిస్తుంది"

—ఆంధ్రపత్రిక సంపాదకీయం మే 14

"ఈ దుర్నీతిని నిర్మూలించి అన్ని రంగాలలోనూ స్వచ్ఛతను ప్రవేశపెట్టడానికిదాని ఉద్యమాన్ని నడపగలవారు ఒక్క శ్రీజయప్రకాశ్ నారాయణ్ మాత్రమే. అయితే వారి సర్వోదయ కార్యకర్తలలో అధికసంఖ్యాకులు సమర్థులు కారు. ప్రజా విశ్వాసాన్ని పొందగలవారూ కాదు. అందువల్ల వారే నాయకుడు, వారే కార్యకర్తగా ఉద్యమాన్ని నడపవలసిన అవసరం ఏర్పడింది. దక్షిణాపథ రాష్ట్రాల పర్యటన సందర్భంలో ఈ వెలితి బాగా వెల్లడి అయింది...

...అప్పుడప్పుడు గాంధీ మహాత్ముడు చేస్తూవచ్చినట్లు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ దక్షిణాపథ పర్యటన అనుభవాన్ని పునస్సమీక్షించుకొని ఆత్మపరిశీలన పూనుకోవడం అవసరంగా కన్పిస్తున్నది."

—ఆంధ్రప్రభ సంపాదకీయం, మే 15

చిక్కులు తెచ్చిపెట్టిన డి.యం.కె.పై స్తోత్ర పాఠాలు

కాగా ఇక తమిళనాడుపర్యటన జె.పి.కి ఆయన ఉద్యమానికి ఆయన్ను సమర్థిస్తున్న పార్టీలకు ఉత్తేజం అటుంచి చిక్కులు తెచ్చిపెట్టింది. అది ఏ అంశమైతే తన ఉద్యమాశయాలో ప్రధానమైనదని ఆయన చెప్పుకుంటున్నాడో సరిగ్గా ఆ 'అవినీతి' విషయంలో ఆయనపై అభిమానం పెంపొందటానికి సాగిన ఆయనపర్యటనకు కొంత హాని కలిగించింది. అవినీతికి ఆలవాలమైన డి.యం.కె. పట్ల - ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కరుణానిధిపట్ల 'కరుణాసింధువు' లోక్‌నాయక్ ప్రదర్శించిన ఆప్యాయత వర్షించిన స్తోత్రాలు మొదటికే మోసం తెచ్చిపెట్టాయి. ఇతరులపై అదే పనిగా ఆరోపణలు చేసే జె.పి.కి, అలా చేసే వారిని నెత్తిన నెక్కించుకొనే జె.పి.కి కరుణానిధిపై అన్నాడి.యం.కె. నాయకుడు శ్రీరామచంద్రన్ 'నిరాధారమైన' ఆరోపణలు చేయడంవల్ల మాలిన ఆగ్రహం కలిగింది. శ్రీ రామచంద్రన్ లేఖలో వాడిన భాష కూడా ఏరీ జుగుప్సాకరంగా వున్నదని హెచ్చరిస్తున్నారు. కూడా అన్ని సభల్లోనూ జె.పి. డి.యం.కె., దండోరా వేయడం సంస్థా కాంగ్రెసుకు అవస్థ తెచ్చిపెట్టింది. తమిళనాడులో తాను మినహా డి.యం.కె.కు ప్రత్యామ్నాయం లేదనేది మాతో వ్యవహరించే కామరాజ్ అహం దెబ్బతిన్నది. అవినీతి పట్ల జె.పి. ద్వంద్వప్రమాణాలకో తక్కువన్యాయమూర్తుల కమిషన్‌చే ధృవీకరింపబడిన ఆరోపణలకు గురైన బిజూ పట్నాయక్, హరేకృష్ణ మెహతాబ్, ప్రకాశ్‌సింగ్ బాదల్ ప్రభృతుల మధ్య కొలువు తీర్చే లోక్‌నాయకునికి తమిళనాడులో కరుణానిధికి కౌగిలింత - బ్రెట్లు కాకపోయినా అక్కడున్న సమయంలో ఆ రాష్ట్రాల్లో లేపోవడమే లేదా, ఎలాగైతేనా జె.పి. తమిళనాడునుండి అర్ధాంతరంగా వీడ్కోలు పుచ్చుకొనే ముందుగానే కరుణానిధి - కామరాజ్‌ల మధ్య నేనంటే నేనని ప్రకటన యుద్ధం ప్రారంభమైంది. అలా అక్కడ సంపూర్ణ విప్లవానికిపురిట్లోనే సంధికొట్టింది.

జె.పి. 'పార్టీరహిత ప్రజాస్వామ్యానికి' 'జనతా అభ్యర్థుల' సూత్రానికి గుజరాత్‌లో చుక్కెదురైతే తమిళనాడు పర్యటనలో అవినీతి వ్యతిరేక ఉద్యమ నినాదం బట్టబయలైంది, నిజమే మరి జె.పి.కి ఆత్మపరిశీలనావసరమైన అనుభవమే.

సి. రా.

అమెరికా చర్యలపట్ల భారతీయుల ఏవగింపు:

రాయబారి విలియమ్‌సాక్స్‌బే భార్య డాలీ ప్రత్యక్షానుభవం

కొలంబస్ (ఓహియో), మే 17

"అంతా బాగానే వుంది. అయితే అమెరికా పట్ల భారతీయుల్లో ఏవగింపు వుంది" అని భారత్‌లోని అమెరికా రాయబారి విలియమ్ సాక్స్‌బే భార్య డాలీ సాక్స్‌బే యిక్కడ అన్నారు.

ఇక్కడ కొన్నాళ్ళు వుండేందుకు ఆమె యిక్కడకు వచ్చారు.

ఆమె యిలా అన్నారు.

"ఢిల్లీలోని అమెరికా కొత్తరాయబార కార్యాలయం ఎంతో ముచ్చటగావుంది. భారత ప్రజలు వారి సంస్కృతి, వారి భోజనం అన్నీ చాలా బాగా వున్నాయి. రాయబార కార్యాలయం అంటే నాకెంతో ఇష్టం. నేను అక్కడికి ఐదు సార్లు వెళ్లాను. అక్కడి వాతావరణం పరిశుభ్రమే. రాయబార కార్యాలయం చాలా అందంగా వుంటుంది. విశాలంగా వుండి బాగా గాలి వస్తుంది. దీని కట్టడానికి అంతర్జాతీయ బహుమతి వచ్చింది.

అయితే విచారకరమైన విషయం యేమంటే ప్రతిరోజు వార్తా పత్రికలు అమెరికా వ్యతిరేకంగా పతాక శీర్షికలు పెడుతుంటాయి. రాయబార కార్యాలయం ముందు తరచుగా అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతుంటాయి. వ్యక్తిపరంగా మమ్మల్ని బాగా చూస్తారు.

ప్రభుత్వ అధికారులుగా మాకుమంచి పేరులేదు, పైగా పెద్ద శత్రువులుగా చూస్తారు.

దక్షిణ వియత్నాంలో సైగాన్ లొంగిపోయినప్పుడు భారతీయుల ఆనందానికి అవధులు లేవు."

క్యాంగ్‌నామ్ టీచర్లకు శిక్షణ

బాంకాక్, మే 17

విద్యార్థులకు నూతన రాజకీయ దృక్పథాన్ని కలుగజేసేందుకు దక్షిణ వియత్నాంలోని రాష్ట్రమైన క్యాంగ్‌నామ్‌లో 1600 మంది టీచర్లు శిక్షణ పొందుతున్నట్లు హనోయ్ రేడియో ప్రకటించింది.

ఈ రాష్ట్రంలో 64,400 మంది విద్యార్థులు 220 పాఠశాలలను తెరిచినట్లు తెలిపింది.

కీలుబొమ్మ ప్రభుత్వం తగులబెట్టిన, కూలగొట్టిన పాఠశాలలన్నింటినీ నూతన ప్రభుత్వ అధికారులు పునరుద్ధరించారని దక్షిణ వియత్నాం విమోచన వార్తాసంస్థ చేసిన ప్రకటనను రేడియో ఉటంకించింది.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ

అహమ్మదాబాద్, మే 17

జూన్‌లో జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ మాధవ్ సింగ్ సోలంకి అధ్యక్షతన 7 గురు సభ్యులుగల ఒక కమిటీ నియమించబడింది.

మాజీ మంత్రులు కాంతిలాల్ ఘియా, రమాబాయ్ [illegible] పి. సి. సి. మాజీ అధ్యక్షుడు జినాభాయ్‌దర్జీ, కేంద్ర మాజీమంత్రి మనూభాయ్‌షా, కేంద్ర డిప్యూటీ మంత్రి ప్రబోధ్‌దాస్ పటేల్, శ్రీ వాసుభాయ్ త్రివేది ఈ కమిటీలో వున్నారు.

నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో పి.సి.సి. పరిశీలకుడు శ్రీ వి. పి. శుకా పై విషయాన్ని ప్రకటించారు.

అన్ని స్థాయిల్లో నూ ఎన్నికల ప్రచారం, ఆర్థిక అంశాలకు ఈ కమిటీయే బాధ్యత వహించగలదని చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ఆస్తులు

కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారందరూ తమ ఆస్తుల - అప్పుల వివరాలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి సమర్పిస్తారు.

అభ్యర్థుల నుండి ఈ వివరాలు అప్పుడే పి. సి. సి. కార్యాలయానికి రావటం ప్రారంభమైందని శ్రీ శుకా చెప్పారు.

గుజరాత్ పి.సి.సి. ఈ వివరాలను బహిర్గతం చేయదు. అయితే ఆసక్తి గలవారు పి.సి.సి. కార్యాలయం నుండి ఈ వివరాలు తెలుసుకోవచ్చు అని ఆయనచెప్పారు.

ట్రేడ్‌యూనియన్ల ఉద్యోగ సంఘాల రాష్ట్ర సదస్సు

గుంటూరులో — జూన్ 7, 8 తేదీల్లో

హైదరాబాద్, మే 17

గుంటూరులో యీ నెల 24, 25, 26 తేదీలలో జరగవలసిన ట్రేడ్‌యూనియన ఉద్యోగ సంఘాల రాష్ట్ర సదస్సు జూన్ 7, 8 తేదీలకు వాయిదా పడింది.

పెరిగిన ధరలు, అధిక ధరలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఏర్పడిన రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ల, ఉద్యోగ సంస్థల సంయుక్త సంఘం జాయింట్ కన్వీనర్లు ఎ.ఐ.టి.యు.సి. కార్యదర్శి [illegible] శ్రీ కె. యల్. మహేంద్ర సంయుక్త ప్రకటన విడుదలచేస్తూ యీ విషయం తెలియచేశారు.

సదస్సు జూన్ 7వ తేదీ సాయంత్రం గుంటూరులో ప్రారంభం అవుతుందనీ గుంటూరులో ట్రేడ్ యూనియను ఉద్యోగ సంఘాలు తగు ఏర్పాట్లు చేస్తున్నాయని ఆయన తెలిపారు.

హెచ్చింపబడిన వేతనాలు డి.ఎ., బోనసుకు సంబంధించిన నిర్బంధ డిపాజిట్టు చట్టం రద్దు చేయించడానికి, ప్రభుత్వ పంపిణీ యంత్రాంగం ద్వారా ఆహారధాన్యాలు, యితర నిత్యావసర వస్తువులు నిర్ణయించబడిన ధరలకు కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేస్తూ, ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలనీ, పంచదార, జౌళి పరిశ్రమలను, విదేశీ మందుల సంస్థలను జాతీయం చేయాలని డిమాండ్‌చేసూ రాష్ట్రవ్యాపిత పోరాటాన్ని యీ సదస్సు రూపొందించుకుందని ఆయన చెప్పారు.

ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్లకు, ఉద్యోగుల సంస్థలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక సంస్థలలోని పార్టీ శాఖల కార్యదర్శుల సమావేశం

రాష్ట్ర పారిశ్రామిక సంస్థలలోని పార్టీ బ్రాంచి కార్యదర్శులు, సహాయకార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల సమావేశం జూన్ 8, 9 తేదీలలో గుంటూరులో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ట్రేడ్ యూనియన్ విభాగం తరపున శ్రీ కె. యల్. మహేంద్ర ప్రకటించారు. 8వ తేదీ సాయంత్రం సమావేశం ప్రారంభం అవుతుంది, అని ఆయన తెలిపారు.

కమ్యూనిస్టు పార్టీపై గుత్తపత్రికల దుష్ప్రచారం:

కర్నూలు బహిరంగసభలో శ్రీరాజశేఖర్‌రెడ్డి విమర్శ

కర్నూలు, మే 17

కమ్యూనిస్టుపార్టీ రాజకీయ విధానాలను, కార్యక్రమాలను గుత్త పత్రికలు వక్రీకరించడం ద్వారా పత్రికలు చదివే ప్రజలను తప్పుతోవ పట్టించుచున్నాయని ఈ నెల 14వ తేదీన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ శ్రమజీవులకు నాయకత్వం వహించి నడుపుతున్నది. గుత్త పత్రికలు ప్రజల సమస్యలను గురించి మాటాడవు. అందుచేత ప్రజలు మనలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

ఈ నాడు దేశం అన్ని రంగాల్లోను సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంచి, చెడూ రెండు జరిగాయి.

పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. అయితే సంపన్నులు మరింతగా సంపన్నులయ్యారు. పేదలు మరింత పేదలయ్యారు. సంపదంతా 75 గుత్త పెట్టుబడిదార్ల చేతుల్లోనూ, భూస్వాముల చేతుల్లోనూ కేంద్రీకరించబడింది.

రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతూ వుంది. దాదాపు 6 లక్షలమంది విద్యాధికులైన నిరుద్యోగులు వున్నట్లు ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి లెక్కలు తెల్పుతున్నాయి.

డాక్టర్లు, ఇంజనీర్లు అనేకమంది విద్యాధికులు ఉద్యోగాలకోసం అమెరికా వెళుతున్నారు. ఈ విధంగా దాదాపు 10 వేల మంది ఆంధ్రులు అమెరికాకు వెళ్ళారు.

వీరి చదువులకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టబడింది. అయితే వారి సేవలను అమెరికా, ఇతర పెట్టుబడిదారీ దేశాలు వినియోగించుకుంటున్నాయి. ఇది ఒక రకమైన దోపిడి అన్న మరేమి కాదు అని అన్నారు.

ధరలు పెరిగిపోతున్నాయి. ఆహారం సమస్య తీవ్రంగా తయారైంది. ప్రజా జీవన ప్రమాణాలు నానాటికి పడిపోతున్నాయి.

రూపాయి విలువ 25 పైసలకు పడిపోయింది. అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు లేదని ప్రభుత్వం చెబుతున్నది. ఆదాయపు పన్ను బకాయిలు రు. 500 కోట్లు వసూలు కావాల్సివుంది, మన ఆర్థిక వ్యవస్థను 75 గుత్త సంస్థలు గుప్పిట్లో పెట్టుకొన్నాయి అని ఆయన అన్నారు.

అధికారంలో వున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతున్నది.

ఈ అసంతృప్తి అనేకవిధాల వెల్లడి అవుతున్నది. రైల్వే జౌళి జూట్ కార్మికులు సమ్మెలు జరిపారు. ప్రతిరోజు ధర్నాలు, సమ్మెలను గురించి మనం వింటూనే వున్నాం అని శ్రీ రాజశేఖరరెడ్డి తెలిపారు.

సభకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి అధ్యక్షత వహించారు.

సభకుముందు శ్రీ లక్ష్మిరెడ్డి నాయకత్వాన పట్టణంలో సైకిల్‌ర్యాలీ జరిగింది.

క్యాన్సర్ నిరోధంగా విటమిన్ 'సి'

మ్యూనిచ్, మే 17

ఊరబెట్టిన మాంసంతో విటమిన్ 'సి' కలిపినట్లయితే శరీరంలో క్యాన్సర్‌ను ఉత్పత్తిచేసే పదార్థాలను నిరోధిస్తుందని మ్యూనిచ్ జనరల్ 'మెడికల్ ప్రాక్టీస్'లో వెలువడిన ఒక సర్వేద్వారా తెలుస్తోంది.

అన్నర్‌బోరీ ట్యూబిన్‌జెన్ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు శాస్త్రవేత్తలు [illegible], డాక్టర్ హాన్స్‌సాండర్ ఈ విషయాన్ని తెలియచేశారు.

ఊరబెట్టిన మాంసానికి తగిన మోతాదులో విటమిన్ 'సి' (యాస్కోర్బిక్ యాసిడ్) చేర్చడం వలన క్యాన్సర్ నిరోధానికి ఉపయోగపడుతుందని ఇతర ప్రయోగాలవల్ల కూడా రుజువైంది.

ఆరుగురు శాస్త్రజ్ఞులలో 4 గురు అనుకూల ఫలితాలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే, ఊరబెట్టిన మాంసానికి విటమిన్ 'సి' చేర్చేముందు మరికొన్ని పరీక్షలు జరపాలని కూడా వారు తెల్పారు.

---

450 మంది కార్మికుల అక్రమ తొలగింపు

రామదాసు ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం చే

కాకినాడ, మే 17

శ్రీరామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం, ఇటీవల 450 మంది కార్మికులను పని నుండి అక్రమంగా తొలగించింది. కార్మికులంతా కలిసి యూనియన్‌ను ఏర్పాటు చేసుకొనేందుకు ప్రయత్నిస్తుండగా, ఆ ప్రయత్నాలను నిరోధించేందుకు, వారిపై కక్ష తీర్చుకొనేందుకు యాజమాన్యం ఈ చర్య తీసుకున్నది.

ఈసమస్యపై ఈ నెల 2వ తేదీన కార్మిక మంత్రి సమక్షంలో జరిగిన ద్విపక్ష సమావేశంలో మంత్రి యిచ్చిన ఆదేశాల మేరకు జాయింట్ కమిషనర్ ఈ నెల 8వ తేదీన కాకినాడ వచ్చి 450 మంది కార్మికుల తొలగింపుపై విచారణ జరిపారు.

450 మంది కార్మికులు జాయింట్ కమిషనర్‌ను కలుసుకొని తామంతా కలసి యూనియన్ ఏర్పాటుచేసుకొనేందుకు రిజిస్ట్రేషన్‌కొరకు ఏప్రిల్ 5వ తేదీన దరఖాస్తు పెట్టుకున్నామని తెలిపారు. అయితే ఏప్రిల్ 9వ తేదీనుండి [illegible], మెటీరియల్ కొరత తదితర సాకులతో యాజమాన్యం కార్మికులను పనినుండి తొలగించిందని చెప్పారు. కంపెనీకి రెండు బస్‌షెడ్లు వున్నప్పటికీ, వాటిని విప్పివేసి, బస్‌లు రోడ్లపై వున్నాయని కంపెనీ యాజమాన్యం వారికి చెప్పిందని తెలిపారు. అనేక సంవత్సరాల సర్వీసు గల వారిని కూడా నోటీసు లేకుండా తొలగించినట్లు తెలిపారు.

ఈ సమస్యపై జాయింట్ కమిషనర్ మేనేజిమెంటుతో కూడా చర్చించి, కార్మిక మంత్రికి తన నివేదికను పంపారు.

న్యూఢిల్లీ, మే 17

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలోని సెంటర్ ఆఫ్ ఏసియా స్టడీస్‌శాఖలో మంగోలియా భాషను నేర్పేందుకు ఒక మంగోలియా ఉపాధ్యాయుడు త్వరలో భారతదేశానికి వస్తారు. మంగోలియా భాషను అభ్యసించేందుకు ఇద్దరు భారత విద్యార్థులు మంగోలియా వెళతారు. ఆయుర్వేదమూలికల వినియోగంలో అనుభవాలను మార్పిడి చేసుకునేందుకు భారత వైద్య బృందం మంగోలియాలో పర్యటిస్తుంది.

బ్యాంకాక్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

అమెరికా క్షమాపణకై థాయ్ డిమాండ్

బ్యాంకాక్, మే 17

అమెరికా చర్యకు నిరసన తెలియచేస్తూ, క్షమాపణ చెప్పుకోవాలని డిమాండ్ చేసూ అమెరికా రాయబార కార్యాలయం ముందు వేలాది మంది థాయ్‌లాండ్ విద్యార్థులు పెద్ద ప్రదర్శన జరిపారు.

అమెరికా వ్యతిరేక నినాదాలు గల పేకార్డులు, అమెరికా అధ్యక్షుని దిష్టిబొమ్మలను వారు ధరించారు.

రాయబార కార్యాలయం గేటువద్ద అమెరికా చిహ్నానికి విద్యార్థి ప్రదర్శకులు ఒక చెప్పును కట్టారు. థాయ్‌లాండ్ సంస్కృతిలో యింతకన్న అవమానం మరొకటి వుండదు.

1973లో మితవాద సైనిక ప్రభుత్వం పతనానికి దారితీసిన ప్రదర్శనలు నిర్వహించిన థాయ్‌లాండ్ నేషనల్ స్టూడెంట్ సెంటర్ యీరోజు ప్రదర్శనను నిర్వహించింది.

"దుర్మార్గపు అమెరికన్‌లారా పోండి యీ భూమి మీదికాదు," "యాంకీలను ద్వేషంతో థాయ్‌లాండ్ పౌరులు" అన్న నినాదాలుగల పోస్టర్లను కూడా ప్రదర్శకులు ధరించారు. ప్రదర్శకుల కంటికి కనిపించకుండా వందలాదిమంది థాయ్‌లాండ్ పోలీసులు రాయబార కార్యాలయంలో రక్షణగా కూర్చొని వున్నారు.

గత కొద్దిరోజులుగా చేసిన దానికి అమెరికా సంతృప్తికరమైన సమాధానాన్ని యివ్వాలని ఆయన కోరారు.

ప్రదర్శన అనంతరం రాయబార కార్యాలయంముందు పదిఅడుగుల ఎత్తుగల ఫోర్డు దిష్టిబొమ్మను తగులబెట్టారు.

1960లో అమెరికా థాయ్‌లాండ్‌ల మధ్య జరిగిన అన్ని సైనిక ఒప్పందాలను బహిరంగంగా ప్రకటించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

దేశంతో థాయ్‌లాండ్ చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయాలని, తటస్థ దేశంగా థాయ్‌లాండ్ వుండాలని థాయ్ సోషలిస్టుపార్టీ మరో ప్రకటనలో డిమాండ్ చేసింది.

విదేశాంగ మంత్రి ప్రకటన

థాయ్‌లాండు సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించినందుకు [illegible] విచారం వ్యక్తంచేసినంతమాత్రాన సరిపోదని అమెరికా పూర్తి క్షమాపణ ప్రకటించాలని విదేశాంగ మంత్రి చూన్ హావన్ కోరారు.

అమెరికా దౌత్యాధికారికి థాయ్‌లాండ్ తరపున ఆయన నిరసన పత్రం అందచేశారు.

నౌక విడుదల తర్వాత వైమానిక దాడులు

అమెరికానౌకను కాంబోడియా అప్పగించిన తర్వాతకూడా కాంబోడియాపై విమాన దాడులు జరిగాయని వాషింగ్‌టన్‌లో రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

మాయగోజ్‌పై నౌకా సిబ్బంది. తెల్ల జెండా వూపుతుంటూవస్తుండగా మరో వైపున అమెరికా విమానాలు ఇంధన గిడ్డంగులపైనా, భవనాలపైనా దాడులు చేశాయి.

థాయ్‌లాండ్ జలసంధిలో రెండు డిస్ట్రాయర్లు

ఆచూకీ తెలియకుండాపోయిన 12 మంది నావికులు, ఒక హెలికాప్టర్ సిబ్బందికి సహాయం చేసే పనితో యింకా రెండు డిస్ట్రాయర్లు థాయ్‌లాండ్ జలసంధిలోనే వున్నాయి.

ఈలోగా కాంబోడియా అప్పగించిన అమెరికా నౌక మయగాజ్ యీ రోజు సింగపూర్ చేరుకొన్నది.

ఫ్రెంచి యువ కమ్యూనిస్టు మహాసభ

పారిస్ మే 17

ఈ నెల మొదటివారంలో నాలుగురోజుల పాటు యిక్కడ జరిగిన ఫ్రెంచి యువ కమ్యూనిస్టు మహాసభకు 1000 లకు పైగా ప్రతినిధులు వచ్చారు.

ఈ 'మహాసభలో యాభై దేశాలకు చెందిన విదేశీ యువ ప్రతినిధివర్గాలు పాల్గొన్నాయి. ఈ యువ కమ్యూనిస్టు సంస్థ ప్రతినిధిగా జాని మైకేల్‌తాలీ తిరిగి ఎన్నికయ్యారు.

కంట్రాక్టరుకు జైలు శిక్ష

విశాఖపట్నం మే 16

అసిస్టెంట్ ఇంజనీరుపై దౌర్జన్యం చేశాడన్న నేరంపై కంట్రాక్టర్ శ్రీ ఆర్. అప్పిరాజుకు [illegible] జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆరునెలల జైలుశిక్ష, రు. 150 జరిమానా విధించారు.

ఇంజనీరుపై కక్ష పెట్టుకొని కంట్రాక్టర్ బస్‌స్టాండులో ఆయన్ను కొట్టాడని ప్రాసిక్యూషన్ కథనం.

బంద్

(1వ పేజీ తరువాయి)

24 నుంచి అధికారులపై చర్యతీసుకున్నది.

బంద్‌రోజు పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరపాలని కూడా ట్రేడ్ యూనియన కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది.

ఈ కమిటీలో హింద్ మజ్దూర్ సభ, హింద్ మజ్దూర్ పంచాయత్, సి.ఐ.టి.యు., ఎ.ఐ.టి.యు.సి., యు.టి.యు.సి., భారతీయ మజ్దూర్ సంఘ్, సర్వశ్రామిక సంఘ్ వున్నాయి.

26 నుండి స్థానిక సంస్థల ఉద్యోగుల నిరవధిక సమ్మె

రాష్ట్రరవాణా కార్పొరేషన్, బ్యాంకుల ఉపాధ్యాయుల యూనియన్ల ఐక్య వేదిక సమావేశం ఈనెల 26వ తేదీలోగా సమ్మె పరిష్కారం కానట్లయితే ఆ రోజు నుండే రాష్ట్ర ప్రభుత్వ కమ్యూనికేషన్లు ఇరిగేషన్ డ్యూటీ తదితర స్థానిక సంస్థలకు చెందిన 50 వేల మంది కార్మికులు నిరవధిక సమ్మె జరపాలని నిర్ణయించింది.

మే 28న రాష్ట్రవ్యాపితంగా 'నిర్బంధ వ్యతిరేక దినం' పాటించాల్సిందిగా కమిటీ పిలుపునిచ్చింది.

అహమ్మద్‌నగర్ జిల్లాలో ఒక సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎస్‌.బి. చవాన్ మాట్లాడుతూ తనఉద్యోగులకు డి.ఎ. గా రు. 35 కోట్లకు మించి మంజూరు చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వంవుందన్నారు. ప్రతిష్టకోసం ఉద్యోగులు సమ్మెను యింతకాలం జరప రాదన్నారు.

గుడివాడలో తంతి-తపాలా భవనానికిప్రారంభోత్సవం

గుడివాడ మే 17

చిన్న మొత్తం పొదుపు పథకాలను ప్రోత్సహించి ప్రభుత్వ అభివృద్ధి కార్యకలాపాలకు సహకరించవలసిందిగా ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి. ఎస్‌. రామచారి (హైదరాబాద్) నేడిక్కడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రు. 3.80 లక్షల ఖర్చుతో నిర్మించిన "గుడివాడ హెడ్ పోస్టాఫీసు" భవనానికి పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు ప్రసాద్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. తంతి-తపాలా శాఖ నైపుణ్యాన్ని పెంపొందించడాన్ని విస్తరించడం ఏకకాలంలో సాగిస్తున్నామన్నారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు నూతన భవనాల నిర్మాణాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయం సడలిపోయింది. అయితే పెద్ద సంఖ్యలో సిబ్బంది కేంద్రీకృతమైన ప్రధాన పట్టణాల్లో పోస్టాఫీసులకు తగిన సౌకర్యం కలిగించడానికి మినహాయింపు ఇవ్వగలరని ఆశాభావం వెలిబుచ్చారు.

పట్టణమధ్య ఇంత చక్కని భవనం నిర్మించిన తపాలాశాఖవారిని శ్రీ అంకినీడు అభినందించారు. ప్రభుత్వశాఖలలో కెల్లాఅత్యంత సమర్థవంతమైనది తపాలాశాఖ అంతేకాదు ఈ శాఖలో అవినీతిలేదు అన్నారు.

గుడివాడ హెడ్ ఆఫీసులో తపాలా సిబ్బంది సేవలను సభ అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు శ్రీ కె. సత్యనారాయణ ప్రశంసించారు.

అంతకుముందు విజయవాడ డివిజన్ తపాలా ఆఫీసుల సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ డి. కైలాసప్రసాద్ అతిథులకు స్వాగతం పలికారు. సభానంతరం తపాలా సిబ్బంది వారు సాంస్కృతిక ప్రదర్శన లిచ్చారు.

మురార్జీతో విభేదాలు లేవని జె. పి.

బెంగుళూరు, మే 15

గుజరాత్ ఎన్నికలపై సిండికేట్ నాయకులు శ్రీ మురార్జీదేశాయ్‌తో భేదాభిప్రాయాలున్నట్లువచ్చిన దురభిప్రాయాన్ని తొలగించేందుకు అహ్మదాబాద్ వెళతానని జయప్రకాశ్ నేడిక్కడ ప్రకటించారు.

మురార్జీతో ఎటువంటి భేదాభిప్రాయాలు తనకులేవని బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ యేతర ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఐక్యం చేసేందుకు మరొక్క ప్రయత్నం చేస్తానని చెప్పారు. తన సలహాను అంగీకరించేందుకు పార్టీలు నిరాకరించిన పక్షంలో ప్రయత్నాలను విరమించుకుంటానని అన్నారు.

న్యూఢిల్లీ, మే 17

బల్గేరియాలోని భారత్ రాయబారి శ్రీ ఎం. ఎ. లూకోస్ గత రాత్రి హృద్రోగంతో మృతిచెందినట్లు నేడిక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలియ వచ్చింది.

తొలగించిన రైల్వే కార్మికులను నియమించాలని కోరుతూ

బెంగాల్ కమ్యూనిస్టు శాసనసభ్యుల ధర్నా

కలకత్తా, మే 17

ఇక్కడ ఆగ్నేయ రైల్వే ప్రధాన కార్యాలయం ముందు కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు నేడు 'ధర్నా' జరిపారు.

లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ విశ్వనాథ ముఖర్జీ నాయకత్వం వహించారు.

గత సంవత్సరం రైల్వేసమ్మెసందర్భంగా రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలని, కార్మికులపై అన్నిరకాల కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ యీ ధర్నా జరిపారు.

ఆగ్నేయ రైల్వేకి చెందిన సుమారు 2 వేల మంది ఉద్యోగులు రాష్ట్రంలో ఇప్పటికీ ఉద్యోగాలు లేకుండా వున్నారని పార్టీ ఒక మెమోరాండంలో పేర్కొన్నది.

[illegible]

యువతి జుట్టును బలవంతాన కత్తిరించిన "ఘనులు"

బెల్గాం, మే 18

కర్ణాటకలోని బెల్గాం జిల్లా కరోలి గ్రామంలో ఒక హరిజన యువతి (18 సం॥) జుట్టును నలుగురు వ్యక్తులు కత్తిరించిన ఘటన తెలియవచ్చింది.

ఆ యువతి మరో ఇద్దరు స్త్రీలతో కలిసి గ్రామానికి వెలుపలనున్న కాల్వనుండి నీరు తేవడానికి వెళ్ళగా, ఎదురింటిలో వచ్చిన 4 గురు వ్యక్తులు ఆమెను బలవంతాన బండిలోకి లాగి కత్తెరతో జుట్టు అను పూర్తిగా కత్తిరించివేశారని పోలీసువర్గాలు తెలిపాయి.

అందరూ అందరే!

ఇండోర్, మే 17

దామన్‌లో స్మగ్లింగ్ ప్రతి ఒక్కరి వ్యాపారం. ఈ చిన్న దీవిలో మొత్తం జనాభా అక్రమ వ్యాపారంతో సంబంధం వున్నవారే; అని గోవా ముఖ్యమంత్రి శ్రీమతి శశికళా కాకోద్కర్ తెలిపారు.

ఇక్కడ ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను దామన్‌లో పర్యటించిన సందర్భంలో అక్కడి ప్రజలు దాదాపు అందరూ స్మగ్లింగ్ కార్యక్రమాలలో నిమగ్నులై, ప్రభుత్వ ప్రాజెక్టులు, పథకాలపట్ల ఏ మాత్రం ఉత్సాహం కలిగినట్లు కనిపించలేదని అన్నారు.

దామన్‌లో స్మగ్లింగ్ అరికట్టే మీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదా' అని ప్రశ్నించగా అది కష్టమే, బాధ్యత అన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఎంతో కొంత చేయాలన్నా 160 కిలోమీటర్ల తీరప్రాంతం పరిశీలించడం చాలా కష్టమన్నారు.

మత్స్య పరిశ్రమకు దామన్‌లో పెద్ద అవకాశం వుందని, ప్రభుత్వం దాన్ని ప్రోత్సహించటానికి ప్రయత్నిస్తున్నదన్నారు. సరిహద్దులో పారిశ్రామిక ఎస్టేట్ నిర్మాణాన్ని కూడా ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. గౌరవప్రదమైన జీవితం గడపాల్సిందిగా ప్రజలను తాను కోరుతున్నానన్నారు.

చర్చలు

(1వ పేజీ తరువాయి)

కావాలని పాకిస్తాన్ కోరింది

రెండు దేశాల విదేశాంగశాఖ కార్యదర్శులు యీరోజు జరిపిన మూడు గంటల చర్చల్లో అనేక అపరిష్కృత సమస్యలపై కేంద్రీకరించటం జరిగింది. అంతర్జాతీయ మార్కెట్లకు సంబంధించిన అంశాలపైన కూడా చర్చించినట్లు పాక్ ప్రతినిధి వర్గ నాయకుడు ఆగాషాహి అన్నారు.

భారత ఉపఖండ పరిస్థితి, హిందూమహాసముద్ర ప్రాంతంపై చర్చలు జరిగినట్లు భావిస్తున్నారు.

రెండు దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాల సమస్యను యింకా చర్చలకు తీసుకోలేదని ఆగా షాహిఅన్నారు. కాశ్మీర్ లేక దౌత్య సంబంధాల పునరుద్ధరణ సమస్యలు అసలు ప్రస్తావనకు రాలేదని వివరించారు.

విదేశీ వార్తాసంస్థల కథనం

అణు ప్రయోగాలపై భారతదేశమిచ్చిన ఏక పక్ష హామీలను, బహుళ పక్ష హామీలుగా చేసేందుకు భారత, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంకలతోపాటు దక్షిణ ఆసియా దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని చర్చల సందర్భంగా పాకిస్తాన్ ప్రతిపాదించినట్లు విదేశీ వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ఆగాషాహికి విదేశీ విలేకరుల అసోసియేషన్ యిచ్చిన విందు అనంతరం పంపిన వార్తలలో పై అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం జరిగింది.

ఈ రోజు ఉదయం చర్చలలో ఈ ప్రతిపాదన చేయటం జరిగిందని పాకిస్తాన్ వర్గాలు చెప్పాయని రాయిటర్ వార్తాసంస్థ తెలిపింది.

ఈ ఒప్పందంలో చైనాను చేర్చాలని పాకిస్తాన్ భావించలేదని బి. యస్. యస్. వార్తాసంస్థ తెలిపింది.

ఫాసిజం - ప్రజాస్వామ్యంపై సెమినార్ నేడే

హైదరాబాద్, మే 17

ప్రపంచ ఫాసిస్టు వ్యతిరేక మహాసభ సన్నాహంలో భాగంగా రేపు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు "ఫాసిజం - ప్రజాస్వామ్యం" అన్న అంశంపై గన్‌ఫౌండ్రీ వద్దగల సర్వోదయా హాలులో సెమినార్ జరుగుతుంది.

"ఫాసిజం - సామాజిక విప్లవం" ఫాసిజం-వామపక్షం, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత; జె.పి. ఉద్యమం - దాని స్వభావం అన్న అంశాలపై సెమినార్‌లో పేపర్లను సమర్పిస్తారు.

హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ చిన్నప రెడ్డి, గంగాధరరావు, ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ జగన్ మోహన్‌రెడ్డి, జవహర్‌లాల్ టెక్నాలజికల్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ టి. ఆర్. దాసు, ఆర్. ఆర్. ల్యాబ్స్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డాక్టర్ పి. యం. భార్గవ, రాష్ట్రకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, రెవిన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి, ఐ. సి. యస్. ఆర్. యస్ మాజీ డైరెక్టర్ అనంత్ డాక్టర్ హుస్సేన్ జహీర్ ప్రసంగిస్తారు.

వియత్నాం ప్రజలకు చావన్ అభినందనలు

న్యూఢిల్లీ, మే 16

"గత 30 సంవత్సరాల తీవ్ర పోరాటం" అనంతరం సార్వభౌమాధికార స్వతంత్ర దేశంగా దక్షిణ వియత్నాం ఆవిర్భవించిన సందర్భంగా విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ వియత్నాం ప్రజలకు భారత్ తరఫున అభినందనలు తెలియజేశారు.

వియత్నాం ప్రజల విజయోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ చార్జిడ్ ఎఫైర్స్ ఈసభను ఏర్పాటు చేశారు.

"అపూర్వమైన విముక్తి పోరాటాన్ని నిర్వహించి ఘనవిజయం సాధించిన వియత్నాం ప్రజల మహా నాయకుడు హోచిమిన్‌ను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాలని ఆయనన్నారు.

కాస్ట్రో హత్యకు సి.ఐ.ఎ. యత్నాలు

క్యూబా ప్రభుత్వంచే సాక్ష్య సేకరణ

వాషింగ్టన్, మే 17

ప్రధాన మంత్రి ఫైడల్ కాస్ట్రో హత్యకు సి.ఐ.ఎ. ప్రయత్నించిందన్న తన వాదనలకు డాక్యుమెంటరీ సాక్ష్యాలను క్యూబా ప్రభుత్వం సేకరిస్తున్నదని డి. పి. ఎ తెలుపుతోంది.

క్యూబా ప్రభుత్వం సేకరించిన పత్రాలను ఇటీవల కాస్ట్రో అతిథిగా హవానా సందర్శించిన సెనేటర్ మెక్‌గవర్న్‌కు అందజేయటం జరుగుతుంది.

విదేశాలలో సి ఐ ఎ కార్యకలాపాలపై దర్యాప్తు జరుపుతున్న సెనేట్ కమిటీ ముందు మెక్‌గవర్న్ ఈ డాక్యుమెంటులను వుంచుతారు.

ఉత్తమ చికిత్స

హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. పరీక్షం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా. రండి. డా॥ దేవర, ఫోన్: 651, మార్వాడీ గుడివద్ద, తెనాలి. బ్రాంచి: 9డి, రిజాతీస్ట్రీట్, మద్రాసు-17.

ఏజెంట్లు కావలెను

180 డిజైన 1976 టొమ్మలక్యాలెండరకు ఆర్డరు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను మంచికమిషన్ ఉచితవివరాలకువ్రాయండి.

ATLAS OFFSET PRESS
Post Box No. 215, SIVAKASI

రేడియో మెకానిజం

ట్రాన్సిస్టర్, ఎ.సి/డి.సి ఎ.సి రేడియోల అసెంబ్లింగ్ రిపేరింగ్ నేర్చుకొనుటకు పుస్తకాలు మూడవ ముద్రణలు రు 17/-. వి.పి. మొదలగు అంప్లిఫైర్లు రు 5.50, మరియు 4 నెలల పోస్టల్ ట్యూషన్ తెలుగులో ఉచిత వివరములకు సుభాష్ రేడియో హౌస్, నకిరేకల్, నల్లగొండ జిల్లా, ఎ.పి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సమాచార మరియు
పౌర సంబంధముల శాఖ

ప్రకటన

సమాచార మరియు పౌర సంబంధాలశాఖ న్యూస్‌రీళ్ళను, మరియు డాక్యుమెంటరీలను నిర్మించి భారతదేశమంతటా థియేటర్లలోను, దీనిగాక ఫీల్డు యూనిట్లకు ప్రదర్శనార్థం 16 యం.యం. ల ద్వారా ప్రదర్శింపజెయ్యాలని బలంగా యోచిస్తున్నది ఈ పనికి కాంట్రాక్టు పద్ధతిపైగానీ లేక భారత ప్రభుత్వ షెడ్యూలు రేటులపైగానీ లేక అటువంటి ఇతర తగిన రేటులపైగాని తగిన వ్యక్తులను ఎన్నుకునే ఉద్దేశ్యంతో డైరెక్టర్లు, ఎడిటర్లు, స్క్రిప్టు రైటర్లు, కెమెరామెన్ మరియు ఇతర సంబంధిత సాంకేతిక నిపుణులతో జాబితాలను ఏర్పాటు చేయాలని తలపెట్టడమైనది.

ఈ జాబితాలను ఏర్పాటుచేయబోవు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించదలచుకొన్న సాంకేతికనిపుణులు తమ అర్హతలతో సహా [illegible] సంపాదించిన అనుభవాన్ని తెలుపుతూ వారికి ఏ పోస్టులు ఇష్టమో కమ్యూనికేషను పంపాలో గూడా తెలుపుతూ ది. 31-5-1975 తేదీనాటికి గాని, అంతకు ముందుగా గాని తెలియజేయాలి

శ్రీ రాజ్యాంగన్నా,
డైరెక్టరు,
సమాచార మరియు పౌర సంబంధాలశాఖ,
DIPR/595/75 హైదరాబాదు

అధికార ఐక్య సంఘటన భాగస్వామిగా ఎన్నికల్లో పోటీ

కేరళ ముస్లింలీగ్ ప్రకటన

కాలికట్, మే 16

రాష్ట్రంలో ప్రస్తుత అధికార ఐక్య సంఘటనలో నేవుండి వచ్చే ఎన్నికలలో పోటీ చేయాలని కేరళ ముస్లింలీగ్ నేడు నిర్ణయం తీసుకుంది.

మైనారిటీల హక్కుల పరిరక్షణకు సాధ్యమైనదంతా చేయగలమని, ఆర్థిక సామాజిక, విద్యారంగాలలో బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడగలమని వివిధ రంగాలలో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం లభ్యమయేటు చూడగలమని ఐక్యసంఘటన భాగస్వామ్యపార్టీల నాయకులు ముస్లిమ్ లీగ్‌కు హామీ ఇచ్చారని శ్రీ ఇబ్రహీం సులేమాన్ సయీట్ నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు. ఐక్యసంఘటన వెలుపల వున్న ఏ ఇతరపార్టీ ఇటువంటి ప్రకటనలు హామీతో ముందుకు రాలేదని ముస్లిమ్ లీగ్ ఎదుర్కొంటున్న ఇటువంటి ముఖ్య సమస్యలపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఆయనన్నారు.

ఎన్నికలను గురించి "సాధ్యమైనంత త్వరలో సమగ్ర దర్పణను ప్రారంభించ మన్నాము. రాష్ట్ర పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ధృవీకరణ కోసం ఈ నెల 26 27 తేదీలలో ఊటీలో సమావేశం కానున్న పార్టీ జాతీయ కార్యవర్గం ముందు వుంచటం జరుగుతుందని ఆయన చెప్పారు.

పత్రికా గోష్ఠిలో ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి హెచ్ మహమ్మద్ కోయా, కోజికోడ్ జిల్లాపార్టీ అధ్యక్షుడు శ్రీ బి.వి అబ్దుల్లాకోయాకూడా పాల్గొన్నారు.

కేరళ శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో పార్టీ భవిష్యత్ రాజకీయ పొత్తును గురించి ఒక నిర్ణయం తీసుకునే అధికారాన్ని తనకు కేరళ పార్టీ అధ్యక్షుడు శ్రీ పానక్కాడ్ పోకయ్యతంగల్ రాష్ట్ర కౌన్సిల్ ఇచ్చిందని శ్రీ సయీట్ తెలిపారు పై మేరకు అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ ఆర్. యస్. పి., పి యస్.పి, ముస్లిమ్‌లీగ్‌లతో కూడిన ప్రస్తుత సంఘటన కొనసాగాలనే నిర్ణయానికి తాము వచ్చామన్నారు.

అస్వస్థతకు గురైన కారణంగా శ్రీ తంగల్ పత్రికా గోష్ఠికి హాజరుకాలేదని, తాము తయారు చేసిన సంయుక్త ప్రకటనతో ఆయన పూర్తిగా ఏకీభవించారని శ్రీ సయీట్ చెప్పారు.

"ఎటువంటి ఇబ్బంది లేకుండానే, ప్రస్తుత అధికార ఐక్యసంఘటన ఒడిదుడుకులు లేకుండా పనిచేసింది పరిపాలనా యంత్రాంగానికి సుస్థిరతను కల్పించటంతో పాటు ప్రస్తుత మంత్రివర్గం శాంతి, భద్రతలను పరిరక్షించగలిగింది. వెనుకబడిన, పీడిత వర్గాల సంక్షేమానికి మంత్రివర్గం అనేక చర్యలను అమలుజరిపింది భూసంస్కరణల చట్టం, లక్ష గృహాల పథకం మత్స్యకారుల కాలనీల పథకం గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో పాఠశాలలు, ఆస్పత్రులను తెరవటం గ్రామీణ కోస్తా ప్రాంతాలకు నీటి సరఫరా పథకాలను విస్తరింపజేయటం, 1921లో జరిగిన మోప్లా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనిన వారిపై ఆధారపడిన వారికి రాజకీయ పెన్షన్ ఇవ్వటం, మతసంబంధమైన ఘర్షణలలో విధ్వంసం చేయబడిన మసీదుల నిర్మాణంలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే "ప్రైవేట్ రంగంలో పాలకాలలను మంజూరు చేసేందుకు కేరళ కాలికట్ యూనివర్సిటీ చట్టాలలో విద్యావ్యవస్థ వున్న సెక్షన్ 60 ని తొలగించేందు - పత్యర్థంగ సంస్థలు వెనుకబడిన తెగలవారికి ప్రాతినిధ్యం యివ్వగలమని ప్రభుత్వం ఇచ్చిన హామీనట మేము సంతోషపడుతున్నాము" అని ఆ ప్రకటన తెలిపింది

"క్రియాశీలమైన సహకారంతో" తమ ఐక్యాల సాధనకు ప్రభుత్వం కోసం, వెలుపల పనిచేయగలమన్న నమ్మకం తమకున్నదని ఆ ప్రకటనలో వారు తెలిపారు.

ప్రస్తుత ఐక్య సంఘటనను విస్తృతపరచేందుకు ముస్లింలీగ్ అనుకూలమని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సయీట్ చెప్పారు అయితే దీనిని విస్తరించేందుకు, ఏయే పార్టీలతో ఐక్యసంఘటన ఒక అవగాహనకు రాగలదో తెలిపేందుకు ఆయన నిరాకరించారు.

ఇంతలో శ్రీ మహమ్మద్‌కోయా జోక్యం చేసుకొని, ఏ పార్టీనైనా ఐక్యసంఘటనలో చేర్చుకొనే విషయాన్ని అన్ని పార్టీలు కలిసి నిర్ణయించవలసి వుంటుందని అన్నారు.

ఇటీవల కేరళ పార్టీలో జరిగిన చీలికను ప్రస్తావిస్తూ శ్రీ సయీట్, పార్టీని వదిలి వెళ్ళిన అసమ్మతివర్గ నాయకులను ఊటీలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశానికి ఆహ్వానించటం లేదన్నారు.

ఇండియన్ యూనియన్ ముస్లిమ్ లీగ్‌లో ఎటువంటి చీలికలేదు కేరళలో కొందరు పార్టీ నుండి వైదొలగిపోయారు అని ఆయనన్నారు

ఫాసిజంపై విజయం వార్షికోత్సవం

మాస్కో నివాస భారతీయులచే

మాస్కో మే 17

మాస్కోలోని భారతీయులు నిన్న 'ఫాసిజంపై విజయం' 30 వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నట్లు టాస్ తెలిపింది

భారత రాయబారి శ్రీ డి పి ధర్, పలువురు భారతీయులు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సోవియట్ కన్‌స్ట్రక్షన్ మంత్రి నికోలాయ్ గోల్డిన్ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి నికోలాయ్ పిరోవ్ ఇతర అధికారులు హాజరయ్యారు

సభలు-సమావేశాలు

బందరు తాలూకా యువజన మహాసభ మే 18 తేదీ మధ్యాహ్నం బందరు టౌన్ హాలులో జరుగుతుంది

రాత్రి కోనేరు సెంటరులో బహిరంగసభ జరుగుతుంది అఖిలభారత యువజన నాయకులు శ్రీ సుధాకర రెడ్డి పాల్గొంటారు

* * *

బందరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం మే 18 తేదీ (ఆదివారం) బందరు టౌను హాలులో జరుగుతుంది.

1971 సంవత్సరపు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు మరియు ఇండియన్ ఫారిన్ సర్వీసులలో ప్రథమ స్థానాన్ని పొందిన కుమారి, కిరణ్ ఐటురా

ఆయుధాల అపహరణ

కలకత్తా మే 16

జల్పాయ్‌గురి జిల్లా ఆయుధ కేంద్రం నుండి పెద్ద మొత్తంలో ఆయుధాలు కనిపించకుండా పోయాయని పోలీసు ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

విజయవాడ నేడు

శ్రీ త్యాగరాజస్వామి జయంతి ఉత్సవ సందర్భంగా రోజరీ ఆడిటోరియంలో ఉదయం, సాయంత్రం గానసభలు జరుగుతాయి.

* * *

విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన 'ఆంధ్రరత్న భవన్'లో ఉదయం పాటలపోటీలు నిర్వహించబడతాయి. సాయంత్రం జరిగే సభలో ప్రముఖ సినీ దర్శకుడు శ్రీ విశ్వనాథ్ విజేతలకు బహుమతులిస్తారు.

నగరంలో నేటి సినిమాలు

శ్రీనివాస్	యశోదకృష్ణ
శ్రీ సరస్వతి	అందరూ మంచివారే
రాజకుమారి	భాగ్యవంతం
శ్రీ మారుతి	రాజ్యంలో రాబందులు
శేష్‌మహల్	ఆంధీ
దుర్గాకళామందిరం	జీవనజ్యోతి
అలంకార్	దుల్హన్
శ్రీరామా	సౌభాగ్యవతి
ఊర్వశి	కొత్త కాపురం
మేనక	స్విమ్మింగ్ పూల్
శ్రీ కనకదుర్గ	మజ్‌బూర్
విజయాటాకీస్	విజయం మనదే
వినోదా	దొంగరాముడు
లక్ష్మి టాకీస్	భలేతమ్ముడు
అప్సర	[illegible]
జైహింద్	మాయామశ్చీంద్ర
నవరంగ్	లేడీకిల్లర్
శ్రీ లీలామహల్	[illegible]
వెంకటేశ్వర	జీవనజ్యోతి
దుర్గామహల్	పవిత్ర హృదయాలు
మోహన్‌దాస్	అమ్మాయిలూ జాగ్రత్త
రామకృష్ణ	వీరపాండ్య కట్టబ్రహ్మన

లారీలనుండి కాయలను దింపుతున్న కార్మికులు: కేదారేశ్వర పేటలో మామిడికాయల గుట్టలు

అందీ అందని మధు కలశాలు

(విశాలాంధ్ర విలేకరి)

[illegible] మూలలకున్న మామిడి ప్రేమికుల కాటివిళ్ళు మాదిరిగా మూడోసారి వస్తున్న పద్దాలు [illegible] పేట, [illegible]పూడి ఈవరకు నూజివీడు లాంటి చోట్ల మొదటి పంట బాగా దెబ్బతింది ఈ దోసాపాటి అగిరిపల్లి వున్నలాంటి ప్రాంతంలో ఎండవర్షం ధార పడింది సకాలంలో వర్షాలు లేక పోవడం వల్ల గత సంవత్సరం పంటలో దాదాపు వంతు మాత్రం ఈ దుష్ఫలితం

విజయవాడలో కేదారేశ్వర పేటలో మామిడి కాయల సందడి, పోయిన ఏడాది పెళ్ళి సందళ్ళంటె బాగా కళకళలాడు ఈసారి ఆ వెలుగేంలేదు పోయిన ఏడాది రెండు వేలకు పైగా లారీలు మామిడి కాయ లోడ్ చేస్తే ఈ ఏడాది ఇప్పటికి 800 చిల్లర లారీలకు [illegible] జరిగింది.

రైల్వేవారు, గత సంవత్సరం వ్యాగన్‌కు రు. 2 వేలు వసూలు చేశారు. ఈ దఫా ఆ ధర అమాంతం రెండింతలయింది వ్యాపారస్తులు గందరగోళపడి అధికారతో, మొత్తుకుంటే 30 శాతం రేటు తగ్గించారు రు. 4,900 పైదర చేరింది అయినాసరే రైల్వే రవాణాకంటే లారీల రవాణాయే లాభసాటిగా ఉన్నట్లు విపిస్తోంది

ఎందుకంటే అనుకున్న చోటికి నేరుగా పంపించుకోవచ్చు. స్టేషనునుంచి మరోసారి తెచ్చుకోవడం అనవసరపు ఖర్చులతో బాటు [illegible] సమయమైనా ఇక్కడా చిన్న రకాలు ఇండికి రు. 400 (1100 పళ్ళు) పెద్ద రకాలు రు. 600 (1100 పళ్ళు) ఉంటున్నాయి

ఇక్కడికి రోజుకు 100 లారీల వరకు కాయలు రావడం జరుగుతూంది 150 లారీలు వచ్చిన రోజులు కూడా ఉన్నాయి అయితే పోయిన ఏడు రోజూ మూడు వందల లారీలు కూడా వచ్చేవి

మొత్తంమీద ఈ ఏడాది అన్ని వర్గాల వారు మామిడి పళ్ళను తృప్తిగా తినడం అనేది భారం ఈ ఏడు అందరి కంటె దారుణంగా నష్టపోయిందెవరంటే మధుకలశాలను బుట్టలకెత్తి అందరికీ అందించే కార్మికులు అందని పళ్ళను అందుకోలేక ఆరాటపడి నిరాశపడే మధ్యతరగతి ప్రజ

కేదారేశ్వర పేట సందళ్ళలో గత సంవత్సరం రెండు వేల మందికి పైగా కార్మికులు పనిచేశారు. ఇప్పుడు దాదాపు 1500 మంది మాత్రం ఉంటారు రాయలసీమ తెలంగాణా ప్రాంతాలనుంచి ఇక్కడికి వచ్చి కోరం వందలాది కార్మిక కుటుంబాలు పొట్ట చేతపట్టుకొచ్చాయి కానీ పనులు అంతగా దొరికే పరిస్థితి లేదని తెలిసి ఇతర ప్రాంతాలకు తరలిపోయారు దాదాపు 200 మంది కొత్తగూడెం పోగా వందమంది [illegible] చోట్లకూ వెళ్ళిపోయారు

అక్కడి కార్మికుల బతుకు పిటపిట లాడుతోంది బుట్టకు 3 పైసలిస్తారు పెద్ద మురా 20 చిన్నమురాకు 18 పైసలిస్తారు

చెంపలు నీటలువారేటట్టుకొట్టే వడగాలిలో రోజంతా రెక్కలు ముక్కలు చేసుకుంటే రెండుమూడు రూపాయలు, గిట్టటమే గగనంగా ఉంది ఆ వచ్చే పైసలు బియ్యానికే సరిపోవు ఇక్కడి కార్మిక మహిళను చూస్తే కడుపు తరుక్కు పోతుంది వంచిన నడుం ఎత్తకుండా విశ్రాంతి లేకుండా పనిచేయటం ఆ తర్వాత చంటిబిడ్డల్ని చంకన వేసుకొని బియ్యం కొనుక్కోవడం [illegible] పైగా పోయి తిరిగివచ్చి వండిరావి వారి [illegible] రెండుమూడు పచ్చి మామిడికాయలు తిని [illegible] పచ్చడి చేసి అన్నంతో [illegible] పెట్టడం ఇక్కడ మంచినీళ్ళ సరఫరా ఏర్పాటు చేయాలని మునిసిపాలిటీ వారితో మొరపెట్టుకుంటే అది అనవసరపు ఖర్చు అయింది కాలవగట్టున చుట్టుపక్కల చిన్న గుడారాల్లో అన్నం వండుకుంటున్నారు ఎండా వానలనుండి రక్షణలేదు

పోయిన ఏడాది తాము ఈ పాటికి వెయ్యి రూపాయలు సంపాదిస్తే ప్రస్తుతం రు. 125 కు మించి రాలేదని ముఠామేస్త్రీ అన్నాడు వచ్చేనెల మొదటివారం దాటే సరికి వ్యాపారం పల్చబడి పోతుందని అనుకుంటున్నారు.

రేడియో

సోమవారం మే 19
శక 1897 వైశాఖ 29

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. 740 కి హె

6.00 వందే మాతరం; 6.10 భక్తి రంజని; 7.15 [illegible]; 7.30 చిత్రసీమ - శ్రీకృష్ణ [illegible] కలిసిన మనసులు [illegible] 7.45 సంగీత సుధ డా॥ బాలమురళీకృష్ణ - గాత్రం; 8.20 ఎమ్. వేణుగోపాల్ - నాదస్వరం; 12.00 సంగీతము గాత్రం; 1.10 చిత్రసీమ - కలిసొచ్చిన అదృష్టం, అన్నదమ్ములు, [illegible] 1.40 నాదస్వరం [illegible] 2.10 విజయవాడ నుండి 2.45 చిత్రసీమ గూడుపుఠాణి, జగదేకవీరుని కథ [illegible] చిన్నయ్య; 8.00 రాయప్రోలు జానకీదేవి - గాత్రం, మారెళ్ళ కేశవరావు వయొలిన్, వి. రామారావు - మృదంగము; 9.30 ఇంద్ర ధనస్సు - నాటిక, రచన - [illegible] 10.30 వాతావరణ వార్తలు - ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ. 840 కి హె

6.00 వందే మాతరం సుప్రభాతం ప్రసార శేషాలు; 6.05 [illegible] కీర్తనలు దేశభక్తి గేయాలు; [illegible] 7.30 [illegible] సంగీతం; 7.45 సంగీత శిక్షణ. దేశభక్తి గేయాలు; 8.20 [illegible] 11.45 చిత్రసంగీతం. శ్రీ రామాంజనేయ యుద్ధం, మంచి మనుషులు చదువు [illegible] బలిపీఠం; 1.20 [illegible] సంగీతం - [illegible] శ్రీకృష్ణ సంపూర్ణ రామాయణం; 1.30 మాతృభూమి [illegible]; 2.10 చిత్రసంగీతం 5.30 గాత్రం; 6.30 [illegible]

యాభై రూపాయల నోట్లు విడుదల

బొంబాయి, మే 17

బొంబాయి ఆఫీసునుండి నేడు రిజర్వు బ్యాంకు యాభై రూపాయల నోట్లను విడుదల చేసింది

ఇదివరకే ముద్రించిన రు 5, రు 10, రు 20 మరియు రు 100 నోట మాదిరిగా యాభై రూపాయల నోటు కాగితం దళసరిగా వుంటుంది నోటు సున్నితంగా వుండేందుకు చెమ్మకు తట్టుకునేందుకు వీలుగా ఈ నోటు కాగితాన్ని ఒక ప్రత్యేక జిగురులో ముంచి ప్రింటు చేశారు.



నిరోధించుటకు -
నివారించుటకు
చెమటకాయలు
దాకలిగజ్జి
మెడిమిక్స్ ఔషధ సబ్బు
రు.30,000 విలువగల బంగారపు నగలు ఉచితం
ఆఖరు తేదీ: 31-1-1976
CHOLAYIL PHARMACEUTICALS
1 Palayakkara Street, MADRAS 23

చదువులోనో, ఆటలోనో అలసిపోయారా?

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

మెదడు, శరీరంలోని ఆయిదోవంతు శక్తిని ఖర్చుపెట్టేస్తుంది. ఈ శక్తి నిజానికి గ్లూకోస్ ద్వారా పూర్తిగా లభ్యం అవుతుంది. ఖర్చు అయ్యే గ్లూకోస్‌ను గ్లాక్సోస్-డి ద్వారా భర్తీ చేసుకుని, తద్వారా శారీరకమైన వివిధ కార్యక్రమాలకు కూడా కావలసిన శక్తిని పుంజుకోండి. రుచికరమైన గ్లాక్సోస్-డిని నీటిలో, టీలో, కాఫీలో, పళ్ళ రసంలో లేదా దానంతట దానినే తీసుకోవచ్చును.

శరీరాన్ని నిముషాల్లో శక్తివంతం చేస్తుంది

గ్లాక్సోస్-డి® గ్లాక్సో యొక్క గ్లూకోస్ పౌడర్

GCP/GL/32/Tel

కూర్మయ్య కష్టజీవి. పాపం!
చేద్దామంటే చేతినిండా పనిలేదు

కూర్మయ్య మంచి వడ్రంగి. ఎటువంటి నాజూకు పని అయినా చేయగలడు. ఎవరైన ఒక కిటికీ రిపేరు లేదా ఒక తలుపు రిపేరు చెయ్యమంటే చేస్తాడు. పాపం! ఆ కూలి డబ్బుతో ఇల్లు నడవదు. తనదిగా ఒక వడ్రంగి షాపు పెట్టుకోవాలని, భార్య, పిల్లలు కళకళలాడుతూ ఉంటే చూడాలని ఎన్నో రోజులుగా ఆశ.
ఆశ ఆశగానే నిల్చి పోయింది.
మనసులో క్రుంగి పొయ్యాడు.
మంచి రోజులు ఎప్పుడో...

ఏం పరవాలేదు. ఆశలు నిజమవుతాయి.
ఎలా! ఎవరు ఆదుకొంటారు?
ఎవరో కాదు.

అందుబాటున ఉన్న మన
ఆంధ్రదేశపు భాగ్యలక్ష్మి

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరీ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైదరాబాద్-[illegible]

pa/apsl/7/75 tg

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ [illegible] ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు. [illegible] విజయవాడ 520004 R. No. 113/57

సవరణ

12—4—75 సోమవారం విశాలాంధ్ర 4 వ పేజీలో **T. A. C. T.** వారి ట్రేడ్‌మార్కు హెచ్చరికలో పిల్లా సత్యనారాయణకు బదులు పిళ్ళా సత్యనారాయణగాను, కాలశెట్టి మల్లిఖార్జునరావుకు బదులు కామిశెట్టి మల్లిఖార్జునరావుగాను చదువుకొన గోరుతున్నాము.

ది అసోసియేటెడ్ కాటన్ టేపు ఇండస్ట్రీస్ మార్కెటింగ్ కంపెనీ, పాలకొల్లు.

బాబీ పాపులారిటీ కంటెస్ట్

మొత్తం 34 గల నమూనా ఎంట్రీ ఫీ లేదు మీరు బహుమతి గెలవండి

2	12	7	13
5	15	4	10
11	1	14	8
16	6	9	3

మొదటి బహుమతి ఒక రాజదూత్ బాబీ స్కూటర్. 2 వ బహుమతి: ఒక ఆటోమెటిక్ కెమేరా 3 వ బహుమతి: (225) రు 250/- రు చేసే నాలు 4 బాండ్ ట్రాన్సిస్టర్ వగైరా ... పైగా 11 కాళీ గడులను తయారుచేసి 2 (రెండు) నుండి 17 (పదిహేడు) వరకు గల అంకెలను ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి నిలువుగా, అడ్డంగా మూలగా ఎటు కూడినా మొత్తం 38 ముప్ఫై ఎనిమిది వచ్చేటట్లు పూర్తి చేయాలి

మొదటి బహుమతి అఫీషియల్ ఫలితంతో సమానంగా ఉన్నదానికి ఇవ్వబడుతుంది 2 వ బహుమతి పై 3 వరుసలతో సమానంగా ఉన్నదానికి ఇవ్వబడును, 3 వ బహుమతి వరుసలోగాని లేక ఎక్కడైనను 9 అంకెలోనైనా సమానంగా ఉన్నదానికి ఇవ్వబడుతుంది. ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపాలి

ముగింపుతేది: 3—6—75 ఫలితాలు: 5—6—75

ఎంట్రీని పోస్టుకార్డుమీద పంపుతూ ఫలితాలకు 45 పైసల పోస్టలు స్టాంపులు పంపండి.

LITZ AGENCIES (V A V)
Post Box No. 1267 DELHI-6

మంత్రివద్దకు రేవు కార్మిక ప్రతినిధివర్గ రాయబారం

ఇంద్రజిత్ గుప్తా నాయకత్వాన

న్యూఢిల్లీ, మే 17

పోర్టు డాక్ అండ్ వాటర్‌ఫ్రంట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధివర్గం ఒకటి దాని అధ్యక్షులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా నాయకత్వాన ఈనెల 9 వ నాడు రవాణామంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కలుసుకొని దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న డిమాండ్లను తెలుపుతూ ఒక మెమొరాండం సమర్పించారు. ఈ ప్రతినిధివర్గంలో శ్రీయులు యం. భుజంగం (ప్రధానకార్యదర్శి) శ్రీ ఎస్ కె అయ్యంగారు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్ (ఉపాధ్యక్షురాలు) శ్రీ ఎం. కె షా (కార్యదర్శి) వున్నారు.

మూడు ఫెడరేషన్ల ప్రతినిధులను సమావేశ పరచి పోర్టు, డాక్‌లోని అన్నిటికన్నా తక్కువ కేటగిరీల కార్మికులకి చెల్లించాల్సిన కనీస వేతనం మరియు కరువు భత్యం చెల్లింపుకు సంబంధించిన సూత్రాన్ని రూపొందించాలని ప్రతినిధివర్గం మంత్రిని కోరింది. కార్మికుల నష్ట పరిహార చట్టానికి సవరణలు జరిగేలోగా నష్టపరిహారానికి అర్హులైన కేటగిరీకి చెందినవారు ప్రమాదానికి గురైన సందర్భంలో వేతనాల పరిమితితో నిమిత్తం లేకుండా నష్టపరిహారం చెల్లించాలని కోరటం జరిగింది. (పి.ఎస్.ఎన్)

అపూర్వమైన

అశోకా శాండల్ వుడ్

ఫేస్ టాల్కం & ఆల్పర్పస్ పౌడర్సు

నవయవ్వన శోభకు నిత్య నూతన సౌందర్యమునకు ఘుమఘుమలాడు పరిమళమునకు సాటిలేనివి

విజయా కెమికల్సు, మద్రాసు-7

మే 30 విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

SURESH INTERNATIONAL

సురేష్ ఇంటర్‌నేషనల్

అమ్మాయిల శపథం

నిర్మాతలు: డి. వెంకటేశ్వర్లు, బి. శకుంతలమ్మ
దర్శకత్వం: జి. వి. ఆర్. శేషగిరిరావు

మాటలు: జూనియర్ సముద్రాల సంగీతం: విజయభాస్కర్ కెమెరా: హెచ్. ఎస్. వేణు
ఆంధ్ర-సీడెడ్: నవయుగ నైజాం: విజయా సురేష్ పిక్చర్స్

NVKR



తప్పక చూడండి!

పాపం వెంకయ్య పేదవాడు! కాని అతని శవం వెంట ఊరే తరలివెళ్ళి అతన్ని గౌరవించింది! ఎందుకని? అతడు పదిమందికి ఆప్తుడు గనుక! మామయ్య కోటీశ్వరులు! కాని ఆయన శవాన్ని మోసుకువెళ్ళే దిక్కులేక బండిమీద తీసుకువెళ్ళారు! ఎందుకని? ఆయన డబ్బే దేవుడనుకుని అహంకారంతో అందరికీ శత్రువయ్యాడు గనుక! మీరు కూడా మీ తండ్రి అడుగుజాడల్లో నడిస్తే మనం చచ్చిన తర్వాత మనల్ని తీసుకువెళ్ళడానికి ఆ బండి కూడా దొరకదు!!

భర్తను ఎదిరించి సన్మార్గంలో నడిపించిన ఒక ఇల్లాలి గాథ!

జెమినివారి

అందరూ మంచివారే

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత-దర్శకుడు: ఎస్. ఎస్. బాలన్



రవికళామందిర్

మాయదారి మల్లిగాడు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

మే 23 విడుదల!

సంగీతం: కె. వి. మహదేవన్,
పాటలు: ఆత్రేయ

అన్నపూర్ణ రిలీజ్



సృజన సమర్పించు

పూనా ఇన్‌స్టిట్యూట్‌లో తర్ఫీదు పొందిన కె. ఎస్. రామిరెడ్డి దర్శకత్వంలో తయారైన మరపురాని చిత్రం!....

అనురాగాలు

నిర్మాత: M. గోపాలకృష్ణారెడ్డి

మే 23 విడుదల!
ఉదయం ఆటతో

పూర్ణా రిలీజ్